




తాడేపల్లి : తాడేపల్లిలో దారా వెంకయ్య కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న భువనేశ్వరి



ఓపీ కోసం నిరీక్షణ

కిటకిటలాడిన జీజీహెచ్ ఓపీ విభాగం ● సిబ్బంది లేక రోగుల వెతలు

గుంటూరు(మెడికల్), ఫిబ్రవరి 6: అనారోగ్యంతో చూపించుకునేందుకు వచ్చిన వారికి గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చుక్కలు కనిపించాయి. ప్రభుత్వ సమగ్రాస్పత్రి ఔట్‌పేషెంట్(ఓపీ) విభాగం మంగళవారం ఉదయం రోగుల రద్దీతో కిక్కిరిసింది. ఓపీ చీటి కోసం వందల సంఖ్యలో రోగులు బారులు తీరారు. 11 ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఉండగా మంగళవారం చీటీలు రాసేందుకు కేవలం ఐదుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు మాత్రమే అందుబాట్లో ఉన్నారు. దీంతో రోగులు గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఓపీ ఆవరణలో వాహనాల పార్కింగ్ కూడా అస్తవ్యస్తంగా మారింది. వేల సంఖ్యలో రోగులు వస్తున్నా వీరి నియంత్రణకు తగినంత సంఖ్యలో సెక్యూరిటీ సిబ్బందిని నియమించ లేదు. ఓపీ విభాగానికి వచ్చి పరిస్థితులు పరిశీలించిన సూపరింటెంటెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ సిబ్బందిని తక్కువగా నియమించడంపై వివరణ ఇవ్వాలని పార్కింగ్, సెక్యూరిటీ తదితర మూడు విభాగాల కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేశారు.

అండగా ఉంటాం

- మంగళగిరి నియోజకవర్గంలో నిజం గెలవాలి యాత్ర
- టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా



దుగ్గిరాల : శృంగారపురంలో టీడీపీ కార్యకర్త శృంగారపాటి శౌరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందిస్తున్న నారా భువనేశ్వరి

మంగళగిరి, ఫిబ్రవరి 6: అధైర్య పడొద్దు.. పార్టీ మీకు అండగా ఉంటుందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా మంగళవారం ఆమె మంగళగిరి, దుగ్గిరాల, తాడేపల్లి మండలాల్లో పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఏడు కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. గన్నవరం విమానాశ్రయంలో ఆమెకు కృష్ణా జిల్లా పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో దుగ్గిరాల గ్రామానికి చేరుకున్నారు. పార్టీ కార్యకర్త కన్నెగంటి మోహనరావు(71) కుటుంబ సభ్యు లను పరామర్శించారు. అనంతరం శృంగారపురం గ్రామంలో శృంగారపాటి శౌరీ(70), మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో అనుమోలు బసవరాజు (55), తాడేపల్లి పట్టణం బ్రహ్మానందపురానికి చెందిన దారా వెంకయ్య (60), మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన వేమూరి కోటయ్య(63), ఎర్రబాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల వెంకట కోటేశ్వరరావు(70), కృష్ణాయ పాలెం గ్రామానికి చెందిన ఈపూరి దేవసహాయం(65) కుటుంబాలను కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భువనేశ్వరిని చూడగానే మృతుల కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. మృతి చెందిన కార్యకర్తలకు నివాళులు అర్పించి, ఆయా కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున చెక్కులను భువనేశ్వరి అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పార్టీ అండగా నిలుస్తుందని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, నన్నపనేని రాజకుమారి, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.



మంగళగిరి: కృష్ణాయపాలెంలో ఈపూరి దేవసహాయం కుటుంబానికి చెక్కును అందజేస్తున్న భువనేశ్వరి

ఆటోతో ఢీకొట్టి.. రాడ్లతో దాడి



దాడిలో గాయ పడిన గొల్లపూడి శ్రీనివాసరావు

- టీడీపీ దళిత నేతపై హత్యాయత్నం
- స్థానికుల కేకలతో వైసీపీ మూకల పరారీ
- తురుమెళ్లలో అధికార పార్టీ శ్రేణుల దారుణం
- ఈ సంఘటనతో పర్యటనను రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

రొంపిచర్ల, నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6: అధికారం అండతో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారుల్లో భయాందోళనలే లక్ష్యంగా వైసీపీ నాయకులు చెలరేగిపోతున్నారు. ఇందుకు తాజాగా మంగళవారం ఉదయం పల్నాడులో చోటుచేసుకున్న సంఘటనే నిదర్శనం. ద్విచక్ర వాహనంపై పనికి వెళ్తున్న టీడీపీ నాయకుడ్ని ఆటోతో ఢీకొట్టి కిందపడిపోయిన తర్వాత గొడ్డళ్లు, ఇనుప రాడ్లతో విచక్షణా రహితంగా వైసీపీ మూకలు దాడి చేశాయి. దాడిని గమనించిన స్థానికులు కేకలతో వైసీపీ వర్గీయులు పారిపోయారు. లేదంటే బాధితుడు మృతి చెంది ఉండేవాడే. సంచలనం కలిగించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. రొంపిచర్ల మండలం తురుమెళ్ల గ్రామానికి చెందిన గొల్లపూడి శ్రీనివాసరావు భవన నిర్మాణ కార్మికుడు. టీడీపీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటాడు. డిసెంబరు 31న గ్రామంలో ఫ్లెక్సీల వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావును హతమార్చేందుకు గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయులు పథకం రూపొందించారు. ఈ క్రమంలో రోజులానే పనినిమిత్తం శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై మంగళవారం ఉదయం నరసరావుపేటకు బయల్దేరారు. కాపుకాసి ఉన్న వారు ఆయన్ను ఆటోలో వెంబడించి గ్రామ శివార్లలో ఢీకొట్టారు. ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడిపోయిన శ్రీనివాసరావుపై ఆటోలోని వారు ఇనుప రాడ్లు, గొడ్డళ్లతో విచక్షణా రహితంగా దాడి చేసి కొట్టారు. కాళ్లను నుజ్జునుజ్జు చేశారు. తలపై గొడ్డలితో కొట్టారు. దాడిని ఆ సమీపంలోని పొలాల్లో ఉన్న వ్యక్తులు గమనించి కేకలు వేయడంతో అగంతకులు అక్కడి నుంచి పారిపోయారు. వారు తెచ్చుకున్న ఆటోను సంఘటనా స్థలంలో వదలివెళ్లారు. తీవ్ర రక్తస్రావంతో పడి ఉన్న శ్రీనివాసరావును స్థానికులు నరసరావుపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన నియోజకవర్గంలో కలకలంరేపింది. రొంపిచర్ల పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అగంతకులు వదిలివెళ్లిన ఆటోను స్వాధీనపరుచుకున్నారు. ఎస్ఐ పాల్‌రాజ్ రవీంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామానికి చెందిన గొల్లపూడి రామారావు, మరి కొంతమంది హత్యాయత్నం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. దాడి చేసిన వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో ముందుగా ఏర్పాటు



తురుమెళ్ళలో పోలీసుల పహారా

చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటనను రద్దు చేసుకున్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన వివాదం నేపథ్యంలో శ్రీనివాసరావు హత్యకు వైసీపీ నేతలు యత్నించారని టీడీపీ నేతలు చెబుతున్నారు.

దారుణం : డాక్టర్ అరవిందబాబు

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసరావును టీడీపీ ఇన్‌చార్జి అరవింద బాబు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఘటనకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎస్సీ కుటుంబానికి చెంది, కూలి పనులతో జీవనం సాగించే శ్రీనివాసరావుపై దాడి దారుణం అన్నారు. ఎమ్మెల్యే కనుసన్నల్లోనే తురమెళ్ల గ్రామ వైసీపీకి చెందిన గోళ్ళపూడి రామారావు, కొండయ్య, తిరుమల చెంచారావు, తిరుమల కోటేశ్వ రరావు, మరో గుర్తు తెలియని వ్యక్తి దాడిలో పాల్గొన్నారని చెప్పారు. దాడిని సర్పంచ్ గాజుల మాణి క్యరావు, చిన కోటేశ్వ రరావు, కాటం శ్రీనివాసరావు, కాటం నాగాంజనేయులు ప్రోత్సహించారని చెప్పారు. దాడిపై ఎస్సీ న్యాయవిచారణ జరిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన పుటి నుంచి ఎస్సీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. తురుమెళ్ల, అలవాల గ్రామాలపై దృష్టి పెట్టాలని ఎస్పీని కోరినా ఆయన పెడ చెవిన పెట్టారని అందు వల్లే ఈ దాడి జరిగిందన్నారు. అరవిందబాబు వెంట మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బా రావు, టీడీపీ రొంపిచర్ల మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గారావు, మడకా శివప్రసాదరావు, పాపారావు, మరియబాబు, న్యాయవాదులు సీతారామయ్య, చక్రపాణి తదితరులున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి: జీవీ

టీడీపీ దళిత నేత శ్రీనివాసరావుపై వైసీపీ శ్రేణుల హత్యాయత్నం దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. సర్పంచ్ ఆధ్వర్యంలోనే వైసీపీ శ్రేణులు హత్యాయత్నానికి పాల్పడ్డా యని ఆరోపించారు. రోజురోజుకు వైసీపీ గుండాలు పెట్రేగిపోయి అల్లర్లు, దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పోలీసుల సమక్షంలో వీధి రౌడీల్లా కర్ర లు, రాడ్లు పట్టుకుని వీరంగం సృష్టిస్తూ అల్లర్లు సృష్టిస్తున్న సంఘటనలు ఉన్నాయన్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

బడి పిల్లలకూ.. ఓట్లు



బడికి వెళ్లి పాఠాలు వినాల్సిన వారు.. రానున్న ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న వారి వయస్సు 14 ఏళ్లు కాగా 21 ఏళ్లుగా చూపి వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చారు. బరితెగించిన వైసీపీ నాయకుల ఒత్తిళ్లకు ఎన్నికల అధికారులు ఆమోదం తెలిపారు. టీడీపీకి పట్టున్న బెల్లంకొండ మండలంలో పాగా వేసేందు కు వైసీపీ నేతలు బడి పిల్లలను పావులుగా మార్చు కున్నారు. పెదకూరపాడు ఓట్ల జాబితాలో ఈ చిత్రవిచిత్రాలు వెలుగు చూశాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాలనీలో అత్యధిక మెజారిటీ రావాలని ఎమ్మెల్యే చెప్పడంతో స్థానిక నేతలు విద్యార్థులను ఓటర్ల జాబితాలోకి చేర్పించేశారు. పెదకూ రపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం(పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామం) ఓటర్ల జాబితా చూసిన వారికి నోట మాట రావడం లేదు.

- 14 ఏళ్లకు 21గా చూపి నమోదు
- వైసీపీ నేతల ఒత్తిడి.. అధికారుల ఆమోదం
- 8వ తరగతి విద్యార్థుల పేర్లు ఓటర్ల జాబితాలో..

బెల్లంకొండ, గుంటూరు సిటీ, ఫిబ్రవరి 6: పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం పులిచింతల ముంపు కాలనీలో నివాసముంటున్న చాలామంది పిల్లలు సమీపంలోని సత్తెనపల్లి, బెల్లంకొండ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. వారి వయస్సు కేవలం 14 ఏళ్ల లోపే. అయితే గెలుపే ధ్యేయంగా పెట్టుకున్న వైసీపీ నేతలు బడి పిల్లలను ఓటర్లగా చేర్చేశారు. ఓటర్ల తుది జాబితా విడుదల అయ్యే వరకు 14 ఏళ్ల లోపు వయస్సున్న పిల్లలకు ఓటు హక్కు వచ్చిన సంగతి ఎవరికీ తెలియదు. ఎమ్మాజీగూడెం పోలింగ్ బూత్ నెంబరు 28 ఓటర్ల జాబితాలో చేరిన పిల్లలు ఆయా పాఠశాలల్లో చదువుకుంటున్నారు. వాస్తవానికి వారి వయస్సు 14 ఏళ్లు మాత్రమే ఓటర్ల జాబితాలో వారికి 21 సంవత్సరాలు ఉన్నట్లుగా చూపించారు. కొత్తగా ఓట్లు వచ్చినట్లు చెబుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వైసీపీ సానుభూతిపరులుగా ఉన్నట్లు సమాచారం. 14 ఏళ్ల పిల్లలకు ఓటు హక్కును కల్పించిన తహసీల్దార్ రెండు రోజుల క్రితం బదిలీపై వెళ్లిపోయారు.

విద్యార్థులకు ఓట్లు ఇలా..

ఎమ్మాజీగూడెం పులిచింతల ముంపు కాలనీకి చెందిన ఓర్సు చంద్రకళ సత్తెనపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఓటర్ల జాబితా సీరియల్ నెంబరు 1039 లో ఈ బాలికకు ఓటు ఉంది.

- ఓర్సు శివగోపి పాపాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఓటరు జాబితాలోని సీరియల్ నెంబరు 1037లో ఈ బాలుడికి ఓటు ఉంది.
- కూరాకుల హిమబిందు బెల్లంకొండ అడ్డరోడ్డులోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువు కుంటుంది. ఈ బాలికకు ఓటరు జాబితాలోని సీరియల్ నెంబరు 1027లో ఓటు హక్కు ఉంది.
- సత్తెనపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తర గతి చదు వుతున్న తమ్మిశెట్టి మహాలక్ష్మికి ఓట రు జాబి తాలోని సీరియల్ నెంబరు 1028లో ఓటు ఉంది.
- ఏడో తరగతి వరకు చదివి ఎమ్మాజీగూడెం పాఠశాలలో డ్రాప్ ఔట్‌గా ఉన్న ఓర్సు లక్ష్మీ తిరుపతమ్మకు ఓటరు జాబితా సీరియల్ నెం బరు 1026లో ఓటు ఇచ్చారు.
- పాపాయపాలెం జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదు వుతున్న రావూరి మనోజ్‌కుమార్‌కు ఓటరు జాబి తా సీరియల్ నెంబరు 1031లో ఓటు ఉంది.
- పేరేచర్ల ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తురక నీలిమకు ఓటరు జాబితా సీరియల్ నెంబరు 1040లో ఓటు ఉంది.
- సత్తెనపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నంద్యాల వాసవి ఓటర్ సీరియల్ నెంబరు 1048లో ఉంది.
- దాచేపల్లి మండలం కేసానుపల్లి సమీపంలోని ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బత్తుల శివ పూజితకు ఓటర్ సీరియల్ నెంబరు 1052లో ఓటు కల్పించారు.
- సత్తెనపల్లి శాంతినికేతన్‌లో ఇంటర్ మొదటి సం వత్సరం చదువుతున్న జల్లి దివ్యకు ఓటరు జాబి తా సీరియల్ నెంబరు 1053లో ఓటు ఉంది.



ఎమ్మాజీగూడెంలో 14 ఏళ్ల పిల్లల కు ఓటు హక్కు కల్పించిన జాబితా



● ప్రజాస్వామ్యం ఖూనీ

ఎమ్మెల్యే శంకరరావు పిల్లలకు ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యం ఖూనీ చేశారు. తప్పుడు మార్గంలో గెలవాలన్న ఆలోచనతోనే విద్యార్థులకు ఓటు హక్కు కల్పించారు. అధికారులు వైసీపీ నేతలకు తొత్తులుగా మారిపోయి ఈ దారుణానికి ఒడిగట్టారు. బడి పిల్లలకు ఓటు హక్కు కల్పించిన అధికారులపై, ఒత్తిడి చేసిన వైసీపీ ఎమ్మెల్యే శంకరరావుపై ఎన్నికల సంఘం క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

- కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే పెదకూరపాడు

పల్నాడులో ఫ్యాన్‌కు.. ఉక్కపోత

- వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణలు
- ఎంపీ లావు, మక్కెన బాటలోనే ఎమ్మెల్సీ జంగా ?
- రేపు పిడుగురాళ్లలో కృష్ణమూర్తి ఆత్మీయ సమావేశం
- 11 తర్వాతే రాయలు టీడీపీలో చేరిక ● టీడీపీలోకి భారీగా వలసలు
- వైసీపీలో తారాస్థాయికి లుకలుకలు

పల్నాడు జిల్లాలో రాజకీయ సమీకరణలు వేగంగా మారు తున్నాయి. వైసీపీ సీనియర్ నేతలు ఒక్కొక్క రుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకి రాజీనామా చేయ డంతో ఆ పార్టీని వీడేవారి సంఖ్య పెరుగు తోంది. లావు బాటలోనే మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు కూడా వైసీపీ ని వీడారు. లావు, మక్కెన బాట లోనే ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పయని స్తున్నట్టు సమా చారం. ఆయన కూడా వైసీపీకి రాజీ నామా చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు భారీగా జరుగుతు న్నాయి. గత వారం రోజుల్లో వందల సంఖ్యలో వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరిన విషయం తెలిసిందే.

వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. గత వారంరోజుల్లో వందల సంఖ్యలో వైసీపీని వీడి మండల, గ్రామ, పట్టణ వార్డు స్థాయి నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారు. మాచర్ల, గురజాల, చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ నియోజక వర్గాల్లో టీడీపీలోకి చేరికలు అధికంగా ఉన్నాయి. ఇంకా వలసలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ లావుతో పాటు వైసీపీ నుంచి ముఖ్యనేతలు టీడీపీ కండువాలు కప్పుకొనేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునేందుకు తెలుగుదేశం నేతలు కృషి చేస్తున్నారు.

జంగా వీడితే వైసీపీకి గట్టి దెబ్బ..

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డితో జంగాకు అసలు పొసగడంలేదు. గురజాల వైసీపీ టిక్కెట్‌ను ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆశించారు. పార్టీ అధిష్టానం నుంచి సానుకూల స్పందన రాకపోవడం, మహేష్‌రెడ్డితో రోజురోజుకు వివాదాలు పెరగడంతో ఆయన వైసీపీని వీడతారన్న ప్రచారానికి బలం చేకూరుతోంది. జంగా పిడుగురాళ్ళలో గురువారం పార్టీలోని నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు ఆయన వెంట నడిచిన వారితో పార్టీలో తనకు జరుగుతున్న అవమానాలను తెలియజేసి జంగా తన రాజీనామా నిర్ణయాన్ని తెలియజేయనున్నట్టు సమాచారం. ఈ మేరకు జంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జంగా రాజీనామా చేస్తే వైసీపీకి గట్టి దెబ్బే తగులుతుందని చెప్పవచ్చు.

నేతల చర్చలు...

ఒక్కొక్కరుగా వైసీపీని వీడుతుండటంతో వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు నష్టం చేకూరే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. జిల్లాలోని లావు సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు ఆయన బాటలో పయనిస్తారన్న ప్రచారం జరుగుతోంది. లావు మాత్రం వైసీపీలోని బలమైన నేతలను తన వెంట టీడీపీలో చేర్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు ఆయన సదరు నేతలతో చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. గురజాల మునిసిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మహంకాళి అనిత తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

అసమ్మతి తారాస్థాయికి..

మాచర్ల మినహా మిగతా అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ లో అసమ్మతి తారాస్థాయికి చేరింది. టిక్కెట్ తమకేనని చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా పలు నియోజకవర్గాలో అసమ్మతి నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలకు ముఖ్య నేతలకు మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఒక్క చిలకలూరిపేట నియోజకవర్గానికి మాత్రమే వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా మల్లెల రాజేష్ నాయుడు పేరును ప్రకటించింది. మిగతా నియోజవర్గాలకు సంబంధించి అధికారికంగా అధిష్టానం పార్టీ ఇన్‌ఛార్జ్‌ల పేర్లు ప్రకటించడంలేదు. వినుకొండ, గురజాల, సత్తెనపల్లి, నరసరావుపేట, పెదకూరపాడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా అసమ్మతి నేతలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థులను మార్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామాలు ఎమ్మెల్యేలకు తలనొప్పిగా పరిణమించాయి. నియోజకవర్గాల్లో వ్యతిరేకంగా ఉన్నవారితో సఖ్యత సాధించకుంటే పార్టీ టిక్కెట్ విషయంలో అధిష్టానం తన నిర్ణయాన్ని మార్చుకుంటుందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణలు ఎవరికి నష్టం, ఎవరికి లాభం చేకురుస్తాయో చూడాలి.



సత్తెనపల్లిలో కన్నా సమక్షంలో టీడీపీలో చేరికలు



మాచర్ల నియోజకవర్గంలో వైసీపీని వీడి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన మహిళలు

టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు..

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నెల 11 తర్వాత ఆయన టీడీపీలో చేరతారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆయనతో పాటే మక్కెన మల్లికార్జునరావు కూడా టీడీపీలో చేరనున్నారు. ఇప్పటికే మక్కెనను టీడీపీలోకి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆహ్వానించారు. 8న జంగా తన రాజకీయ భవిష్యత్‌పై కీలక ప్రకటన చేయనున్నారు. వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరే అవకాశాలే అధికంగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఆత్మీయ సమావేశంలో తన నిర్ణయాన్ని తెలియజేస్తానని జంగా ప్రకటించారు.

దిక్సూచి DIKSUCHI

ఎంతటి ప్రశాంతత పాటించే తల్లిదండ్రులైనా, తమ పిల్లలకు పరీక్షలు అంటే ఆందోళన చెందడం సహజం. పరీక్షలంటే ఒత్తిడి ఈ రోజుల్లో విద్యార్థులకే పరిమితం కావటం లేదు. ఆ సెగ పేరెంట్స్‌నూ తాకుతోంది. అందుకే పరీక్షల సమయంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. యావత్తు వాతావరణాన్ని కూల్‌గా ఉంచాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందని కూడా చెబుతున్నారు. అధిక ఒత్తిడిలో పిల్లలు ఆందోళన చెందకుండా ఉండాలన్నా, పరిస్థితులు చల్లబడి పరీక్షలకు అనుగుణమైన సానుకూల వాతావరణం ఏర్పడాలన్నా తల్లిదండ్రులు ఇతోధిక పాత్ర పోషించాల్సి ఉంటుంది. అందుకు కొన్ని సూచనలు...

పరీక్షల సమయంలో పేరెంట్సే మెంటార్స్



ప్రిపరేషన్ నుంచి తమ పిల్లలు దృష్టితప్పకుండా చూసుకోవాలి. అంటే టీవీ షోలు చూడడం, పెద్ద సౌండ్‌తో సంగీతం పెట్టడం, ఫ్యామిలీ గెట్ టుగెదర్స్, పిక్నిక్‌లు, కమ్యూనిటీపరంగా కలవడాలు, మొబైల్, వీడియో గేమ్స్, చిట్‌చాట్స్, సోషల్ మీడియాకు దూరంగా ఉండేలా చూడాలి.

ఎగ్జామ్ టైమ్

■ ప్రతి విద్యార్థిలో కొన్ని ప్రత్యేక లేదా కొనియాడదగ్గ లక్షణాలు ఉండి తీరతాయి. అవేంటో తల్లిదండ్రులకే ఎక్కువ తెలుస్తాయి. పరీక్షలకు తమ పిల్లలు సన్నద్ధమవుతున్న సమయంలో తల్లిదండ్రులు వారి వెంట ఉంటే అద్భుతాలను రాబట్టవచ్చు. మానసికంగా, ఉద్వేగపరంగా వారికి బాసటగా నిలిచినట్లవుతుంది. ముందు పేర్కొన్నట్టు విద్యార్థి బలాన్ని అర్థం చేసుకుని, ప్రోత్సహిస్తే బాగుంటుంది. అదే సమయంలో మరొకరితో పోలికలు తేవద్దు. ఒక సబ్జెక్టులో వీక్‌గా ఉన్నా మరికొన్నింటిలో బలంగా ఉండొచ్చు. అందుకని ఆ అమ్మాయి/అబ్బాయిలా అంటూ పోల్చి మాట్లాడటంతో వ్యతిరేక ప్రభావాలు కలుగుతాయని తల్లిదండ్రులు గుర్తించాలి.

■ తల్లిదండ్రులు ఎన్నడూ తమ ఆలోచనలు, ఆకాంక్షలను పిల్లలపై రుద్దకూడదు. పరీక్షలకు ఉన్న ప్రాధాన్యం తెలియజేయాలి. అందుకు అనుగుణంగా వారిని సన్నద్ధం చేయాలి. పరీక్షలే వారి భవితను నిర్దేశిస్తాయని చెప్పకూడదు.

■ పరీక్షల సమయంలో పేరెంట్స్ మెంటార్ల మాదిరిగా వ్యవహరించాలి. పరీక్షకు ఉద్దేశించిన సిలబస్ మొత్తం కవర్ అయ్యేలా స్టడీ షెడ్యూల్ రూపొందించుకునేలా సహకరించాలి. దీంతో తమ అబ్బాయి/అమ్మాయికి ఫోకస్ అలాగే స్పష్టత పెరుగుతుంది. అదే వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పరీక్షల్లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చేందుకు దోహదడుతుంది.

■ ప్రిపరేషన్ నుంచి తమ పిల్లలు దృష్టితప్పకుండా చూసుకోవాలి. అంటే టీవీ షోలు చూడడం, పెద్ద సౌండ్‌తో సంగీతం పెట్టడం, ఫ్యామిలీ గెట్ టుగెదర్స్, పిక్నిక్‌లు, కమ్యూనిటీపరంగా కలవడాలు, మొబైల్, వీడియో గేమ్స్, చిట్‌చాట్స్, సోషల్ మీడియాకు దూరంగా ఉండేలా చూడాలి.

■ సరైన పౌష్టికాహారం చాలా అవసరం. తేలికగా అరిగే ఆహారం అందించాలి. పండ్లు, కూరగాయలు, నట్స్ ఎక్కువగా నీరు - డైట్‌లో ఉండేలా చూడాలి. చిరుతిండి, శీతల పానీయాలు, కెఫిన్ ఉండే డ్రింకులకు దూరంగా ఉంచాలి. ఇవన్నీ మత్తును కలిగిస్తాయి. అది జీవక్రియ మందగించేలా చేస్తుంది. అలాగే ఒత్తిడికి కూడా దూరంగా ఉంచాలి. సరిపోను నిద్రపోయేలా చూడాలి. అదే ఆలోచన, మెమరీని పెంచుతుంది. మెంటల్‌గా ఫోకస్డ్‌గా ఉండేలా చూస్తుంది. నిద్రకు ఉన్న ప్రాధాన్యం తెలుసుకోవాల్సిందే. నిజానికి నిద్ర పిల్లల నుంచి పెద్దల వరకు అందరికి చాలా అవసరమైనది.

■ వెర్బల్(తిట్టడం) లేదా పనిష్మెంట్స్ అస్సలు వద్దు. శిక్షిస్తే పిల్లల్లో ముఖ్యంగా పెద్దలపై వ్యతిరేక భావన పెరుగుతుంది. భయం కలిగిస్తుంది. చివరకు కోలుకోలేని దెబ్బ తగిలేందుకు దారితీస్తుంది. ఏదో ఒక టాస్క్ ఇచ్చి, పూర్తి చేస్తే అందుకు బహుమతి ఇవ్వడం మంచిది. అది అటు తల్లిదండ్రులు ఇటు పిల్లల మధ్య మంచి పరిస్థితులు నెలకొనేందుకు దారితీస్తుంది.

■ పరీక్ష రోజున కూడా సహాయపడవచ్చు. ముఖ్యంగా పిల్లలు పరీక్ష హాలుకు ఒక అరగంట ముందే చేరుకునేలా చూడాలి. హాల్ టికెట్, స్టేషనరీ పెట్టుకునే పౌచ్, వాటర్ బాటిల్ తదితరాలు ఉన్నాయా లేదా అన్నది చెక్ చేయాలి. పరీక్ష రోజున ఏదైనా తిని వెళ్ళేలా చూడాలి. పరీక్ష రోజుల్లో ఒకటి పూర్తయిన వెంటనే మరొక సబ్జెక్టుపై దృష్టిపెట్టేలా చూడాలి. అయిపోయిన పరీక్షను అక్కడికి వదిలేయమనాలి. బాగా రాసినా, రాయకున్నా అక్కడికి ఆ సబ్జెక్ట్ క్లోజ్ అని చెప్పి ఒప్పించాలి. అంటే రాసిన రోజు పరీక్ష ప్రభావం మరుసటికి క్యారీ ఫార్వార్డ్ కాకుండా చూడగలగాలి. క్రాస్ వెరిఫికేషన్, రాసిన దానిపై చర్చలు ఉండకుండా శ్రద్ధవహించాలి.

■ చివరగా పిల్లలకు పరీక్షల సమయంలో చేదోడు వాదోడుగా ఉండగలిగితే మంచిది. పిల్లలకు తల్లిదండ్రులే మొదటి టీచర్లు, మెంటార్లు, స్నేహితులు, గైడ్స్ అందుకని అడుగడుగునా పిల్లల ఎదుగుదలలో పేరెంట్స్ సహకారం అవసరమవుతుంది. పిల్లలకు సంబంధించి ఎంత సమయం అని ప్రశ్నించుకోవడం కన్నా, వారితే వీలైనంత ఎక్కువసేపు గడిపేందుకు తల్లిదండ్రులు సన్నద్ధం కావాలి. అప్పుడే పిల్లలు పరీక్షలే కాదు, జీవితంలోనూ రాణిస్తారు.

- బూస శశి కుమార్, బైజూస్

పరీక్షల సమయంలో పేరెంట్స్ మెంటార్ల మాదిరిగా వ్యవహరించాలి. పరీక్షకు ఉద్దేశించిన సిలబస్ మొత్తం కవర్ అయ్యేలా స్టడీ షెడ్యూల్ రూపొందించుకునేలా సహకరించాలి. దీంతో తమ అబ్బాయి/ అమ్మాయికి ఫోకస్ అలాగే స్పష్టత పెరుగుతుంది. అదే వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పరీక్షల్లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చేందుకు దోహదడుతుంది.

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/kuZPQm6లో చదవండి.

ఊచకోతకు సిద్ధం



'అలాంటోడు మళ్లీ తిరిగొస్తున్నాడంటే..?' ఎలా ఉండబోతోందో చూసేందుకు డేట్ ఖరారైంది. పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న 'ఓజీ' చిత్రం విడుదల తేదీ అధికారికంగా ఖాయమైంది. సెప్టెంబర్ 27న ఈ చిత్రాన్ని విడుదలచేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రకటిస్తూ మంగళవారం రిలీజ్ డేట్ పోస్టర్‌ను వదిలింది. ఇందులో పవన్ కల్యాణ్ టీ గ్లాస్ పట్టుకొని స్టైలిష్‌గా కనిపించారు. ముంబై-జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డి.వి.వి. దానయ్య నిర్మాత. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. అర్జున్‌దాస్, శ్రియారెడ్డి, వెంకట్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

గగనంలో ప్రేమపక్షుల ప్రణయ గీతం



వరుణ్‌తేజ్ కథానాయకుడిగా రూపొందిన తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. భారత వైమానిక దళ వీరుల అలుపెరుగని పోరాటాన్ని, దేశాన్ని రక్షించడానికి వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ చిత్రంలో ఆవిష్కరించబోతున్నారు. మానుషి చిల్లర్ కథానాయిక. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకుడు. మార్చి 1న విడుదలవుతోంది. మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిత్రబృందం రెండో గీతాన్ని విడుదల చేసింది. 'గగనాల' అంటూ సాగే ఈ గీతంలో హీరో, హీరోయిన్ల మధ్య ప్రణయాన్ని ఆవిష్కరించారు. మిక్కీ జే మేయర్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ గీతాన్ని అర్మాన్ మాలిక్ ఆలపించారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. ఈ సందర్భంగా వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "ఆపరేషన్ వాలెంటైన్' మరో స్థాయిలో ఉంటుంది. 130 కోట్ల మంది ప్రజలను తన కుటుంబంగా భావించే సైనికుల త్యాగాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సినిమా చేశాం' అన్నారు. మానుషి చిల్లర్ మాట్లాడుతూ "ఆపరేషన్ వాలెంటైన్' అందరూ గర్వపడే అద్భుతమైన సినిమా' అని చెప్పారు.

విహార యాత్రకు వెళ్లినట్లుంది



రవితేజ కథానాయకుడిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన చిత్రం 'ఈగల్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజ విశ్వ ప్రసాద్ నిర్మించారు. ఈ నెల 9న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా రవితేజకు జోడీగా నటించిన కావ్యాథాపర్ మీడియాతో మాట్లాడారు.

● కార్తిక్ చెప్పిన కథ కొత్తగా, అద్భుతంగా అనిపించింది. హీరో రవితేజ కావడంతో తప్పకుండా 'ఈగల్' సినిమా చేయాలనుకున్నా. ఇందులో యాక్షన్, రొమాన్స్, లవ్ సరికొత్తగా ఉంటాయి. కచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ చిత్రంలో నా పాత్ర పేరు రచన. జీవితంలో తనకంటూ కొన్ని లక్ష్యాలు ఉంటాయి.

● రవితేజకు నేను పెద్ద అభిమానిని. ఆయన చాలా పాజిటివ్ ఎనర్జీతో ఉంటారు. సెట్స్‌లో ఉంటే సరదాగా ఉండేది. రవితేజతో పనిచేయడం మర్చిపోలేని అనుభూతి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి సంస్థలో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాను చాలా గ్రాండ్‌గా నిర్మించారు.

● 'ఈగల్' షూటింగ్ పోలాండ్, లండన్‌లో ఎక్కువగా జరిగింది. విహార యాత్రలకు వెళ్లినట్లు అనిపించింది. చాలా ఎంజాయ్ చేశాను. ప్రస్తుతం 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ జరుగుతోంది. భవిష్యత్‌లో మాస్, యాక్షన్ సినిమాలు చేయాలనుంది.

SCHOLARSHIP ALERT

Inlaks Shivdasani Scholarships

Description: Inlaks Shivdasani Scholarships 2024 is a merit-based opportunity offered by the Inlaks Shivdasani Foundation (a non-profit organisation), to Indian students pursuing postgraduate studies at European, American, and UK universities abroad.

Eligibility: Open for an Indian passport holders who have a first-class or equivalent degree from recognised Indian universities/institutions. Students must have scored 65% in the Arts related subjects and 70% in Maths and Science related subjects. Applicants must be proficient in English and have received a valid deferred offer letter for the current academic year.

Prizes & Rewards: A maximum of USD 1,00,000 and other benefits (one-time)

Last Date: 22-03-2024 ***Application:*** Online Only

Short Url: www.b4s.in/aj/INLAKS1

JN Tata Endowment Loan Scholarship for Fall 2024 to Spring 2025

Description: The J N Tata Endowment invites loan scholarship applications from Indian students who wish to pursue higher studies overseas. Students who are selected for the loan scholarship may be recommended for a partial 'Travel Grant' and a 'Gift Award' which is linked to their academic performance in their overseas studies at the sole discretion of the Trustees of the concerned Trusts.

Eligibility: Open for Indian citizens who have completed at least one undergraduate degree OR students who are in the final year of any undergraduate programme at a recognised university/college/institution in India.

- Candidates must be interested to pursue Postgraduate/Doctoral/Postdoctoral studies abroad.
- Candidates who are at the end of the 1st year and entering into the second year of their overseas studies (Fall 2024 – Spring 2025) are also eligible to apply. This is applicable only if the minimum duration of the course is 2 years and there is at least one full academic year remaining to complete at the time of award of the loan scholarship, which is normally by July of any calendar year.
- Candidates must have scored at least 60% marks on average in their undergraduate or postgraduate studies.
- Candidates must not be older than 45 years as on June 30, 2024.

Prizes & Rewards: Loan scholarship of up to Rs. 10 lakhs

Last Date to Apply: 15-03-2024 ***Application mode:*** Online only

Short Url: www.b4s.in/aj/JNT8

Disha Scholarship Program

Description: An initiative of Birlasoft to offer financial assistance and support to individuals, facilitating their educational pursuits and ensuring the successful completion of their academic journey.

Eligibility: Only Female students

- Students domiciled in Delhi-NCR or Pune enrolled in the first year of General/ Professional Undergraduate courses at premier NIRF institutions or accredited universities and colleges across India.
- Candidates must have scored 65% in aggregate or an equivalent CGPA in the Grade 12 board examination from Delhi-NCR and Pune in 2023.
- The annual family income of the applicants from all sources must not exceed INR 5 lakh.
- Applicants must fall within the age bracket of 17 to 29 years at the time of submitting their applications.

Prizes & Rewards: Up to INR 25,000 annually ***Last Date:*** 15-03-2024

Application mode: Online only

Short Url: www.b4s.in/aj/SSPSP1


buddy4study.com

ముద్దు సీను.. లీగల్ నోటీసు!



సినిమాల్లో ఇప్పుడు ముద్దు సీన్లు కామన్ అయ్యాయి. తెలుగు సినిమాల్లో హీరోహీరోయిన్లు తెరపై తెగబడి లిప్‌టు లిప్ కిస్సులు ఇచ్చుకుంటుంటే ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తున్నారు. 'ముద్దుకు లేదు హద్దు' అని సినిమా వాళ్లు అంటుంటే ఓకే ఓకే అంటూ సెన్సార్ బోర్డ్ కూడా సరిపుచ్చుకుంటోంది. అయితే ఇప్పుడు ఓ సినిమాలో ముద్దు చూసి ఒళ్లు మండిన ఓ మహిళ లీగల్ నోటీసు ఇవ్వడంతో ఆ వార్త వైరల్ అయింది. విషయం ఏమిటంటే ఇటీవల విడుదలైన 'ఫైటర్' చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ జంటగా నటించారు. పనిలో పనిగా వీరిద్దరి మీద ఓ ముద్దు సీన్ కూడా గాఢంగా చిత్రీకరించారు దర్శకుడు. ఆడియన్స్ కూడా ఆ సీన్‌ని ఆస్వాదించేశారు. అయితే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ గెటప్‌లో ఉండి ఇలా ముద్దు పెట్టుకోవడం చూసి ఆగ్రహించారు వింగ్ కమాండర్ సౌమ్య దీప్ దాస్. ఇలాంటి సన్నివేశం పెట్టడం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌ని, అధికారులను అవమానించడమే అంటూ ఆమె మండిపడి దర్శకనిర్మాతలకు లీగల్ నోటీసు పంపించారు. దీనిపై చిత్ర యూనిట్ స్పందించాల్సి ఉంది.

పన్నెండేళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు



సినీ దంపతులు ధర్మేంద్ర, హేమమాలినిల కుమార్తె ఈషా డియోల్ తన భర్త భరత్ తక్తాని నుంచి విడిపోతున్నారు. ఇక నుంచి తమ మార్గాలు వేర్వేరు అని ఇద్దరూ ఆంగ్ల మీడియాకు వెల్లడించారు. 'ఒకరి అభిప్రాయాలు మరొకరు గౌరవించుకుంటూ తీసుకున్న నిర్ణయం. దీని వల్ల మా ఇద్దరి పిల్లల భవిష్యత్ దెబ్బ తినకూడదు. ఆ విషయంలో పూర్తి జాగ్రత్త వహిస్తాం' అని చెప్పారు ఈషా, భరత్. తల్లి, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ 2002లో హీరోయిన్‌గా చిత్ర రంగం ప్రవేశం చేసిన ఈష కొన్ని సినిమాల్లో నటించారు. ఆ సమయంలోనే వ్యాపారవేత్త భరత్ పరిచయం కావడంతో మనసులు కలసి కొంత కాలం ఆయనతో డేటింగ్ చేశారు. 2012 జూన్ 29న వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన పన్నెండేళ్లకు, ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత ఈషా, భరత్ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరిద్దరూ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాలీవుడ్‌లో చర్చనీయాంశం అయింది. ఇటీవలే ఓటీటీ వేదికపైకి అడుగుపెట్టిన ఈషా నటిగా కొనసాగుతుందేమో చూడాలి.

బేబి సినిమాతో పోలిక లేదు

ఎస్‌కేఎన్



'బేబి' చిత్రంతో ఇండస్ట్రీ హిట్ అందుకొని మంచి జోరు మీదున్నారు నిర్మాత ఎస్‌కేఎన్. తాజాగా ఆయన తమిళ చిత్రం 'ట్రూ లవర్' హక్కులను సొంతం చేసుకున్నారు. దర్శకుడు మారుతితో కలసి తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో మణికందన్, శ్రీ గౌరీప్రియ, కన్నరవి లీడ్‌రోల్స్‌లో నటించారు. ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వం వహించారు. ఈ నెల 10న 'ట్రూ లవర్' విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను ఎస్‌కేఎన్ మీడియాతో పంచుకున్నారు.

● ఒక స్నేహితుడి ద్వారా 'ట్రూ లవర్' సినిమా గురించి తెలిసింది. మారుతితో కలసి సినిమా చూశా. ఇద్దరికీ నచ్చడంతో తెలుగులో విడుదల చేయాలనుకున్నాం.

● ఏ రిలేషన్‌కు అయినా నమ్మకమే పునాది. 'ట్రూ లవర్' సినిమాలో మెయిన్ పాయింట్ అదే. 'బేబీ' సినిమాతో 'ట్రూ లవర్'ను పోల్చలేం. సినిమా చూస్తున్నంతసేపు ప్రేక్షకులు పాత్రలతో అనుభూతి చెందుతారు. ఈ తరం యువతీ యువకులు ప్రేమలో ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సినిమాలో దర్శకుడు చూపించారు. కొన్ని సీన్లు అద్భుతం అనిపించాయి. దర్శకుడు తను ఎంచుకున్న కథకు పూర్తి న్యాయం చేశాడు.

● రాజా సాబ్ సినిమాను మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఆ టీమ్‌లో నేనూ ఉన్నాను. ఆ సంస్థ మా ఫ్రెండ్లీ బ్యానర్ లాంటిదే. ప్రస్తుతం నిర్మాతగా నాలుగు చిత్రాలు చేస్తున్నా. మూడు యూత్ ఫుల్ లవ్‌స్టోరీస్. ఒకటి సైన్స్ ఫిక్షన్ జానర్‌లో ఉంటుంది. అలాగే అతీంద్రియ శక్తుల నేపథ్యంలో సాగే చిత్రం ఒకటి చేయాలనుంది. 'బేబీ' సినిమాను హిందీలో రీమేక్ చేస్తున్నాం. త్వరలో పూర్తి వివరాలు ప్రకటిస్తాం.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/dlkF29q లో చదవండి.

సర్పంచ్‌ల అరెస్టు ప్రభుత్వానికి సిగ్గుచేటు

● ఎమ్మెల్యే అనగాని



రేపల్లె, ఫిబ్రవరి 6: పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను దారి మళ్ళించి స్వాహా చెయ్యటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వస్తే కనీసం గౌరవం లేకుండా పోలీసులను అడ్డుపెట్టి వారిపై దాడిచేసి అరెస్టు చెయ్యటాన్ని ఎమ్మెల్యే అనగాని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12,918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14,15 ఆర్థిక సంఘం ద్వారా పంపిన రూ.8,629 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్ళించిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేక కేంద్రం ఇచ్చే నిధులన్నీ దారి మళ్ళిస్తూ స్వలాభాల కోసం పథకాల పేరిట దోచేస్తున్నారన్నారు. పంచాయతీల్లో కనీసం కరెంటు బిల్లులు, మంచినీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, పర్యావరణాన్ని రక్షించేందుకు కనీసం రూపాయి లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఒక్కో పంచాయతీకి విద్యుత్ బిల్లులే లక్షల్లో పేరుకుపోయాయన్నారు. ఓ పక్క జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు సిద్ధం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారే తప్పా పంచాయతీలను అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధం అంటున్నారన్నారు.

ఎంపీ బాలశౌరిపై విమర్శలు తగదు

● జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన



గుంటూరు, ఫిబ్రవరి 6: దిగజారుడు రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని, మంత్రి అంబటి రాంబాబులకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఒక ఎంపీగా ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తనకు తెలుసుని బాలశౌరి చెప్పగానే, మీరిద్దరూ ఎందుకు భుజాలు తడుముకుంటున్నారుని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో అమరావతి రాజధానిగా ఇక్కడే ఉంటుందని చెప్పిన జగన్, ఎన్నికలు ముగియగానే అమరావతి వద్దు, మూడు రాజధానులే ముద్దు అని రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నిజం కాదా అంటూ నిలదీశారు. ఇరిగేషన్ మంత్రిగా ఉండి పోలవరం పూర్తి చేయకుండా, సంక్రాంతికి లాటరీలు పెట్టి డాన్సులు చేసే అంబటి రాంబాబుకు రెండో పంటకు నీళ్ళు లేక మొక్కజొన్న వేసిన గుంటూరు జిల్లా రైతులు ఎంత కష్టాలు పడుతున్నారో తెలుస్తుందా? అంటూ ఆయన విమర్శించారు. రాజకీయాలను సంపాదనా వృత్తిగా మార్చిందే మీరు. రాజకీయం చేసి అడుక్కోవడం, దోచుకోవడం మీ నైజమని ఆయన దుయ్యబట్టారు.




చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది దుగ్గిరాలలో మృతి చెందిన టీడీపీ శ్రేణుల కుటుంబసభ్యులను మంగళవారం నారా భువనేశ్వరి పరామర్శించి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. టీడీపీ కార్యకర్త కన్నెగంటి మోహనరావు కుటుంబం, మంగళగిరి మండలం చినకాకానిలో బసవరాజు కుటుంబం, నవులూరులో కోటయ్య కుటుంబం, యర్రబాలెంలో జొన్నాదుల వెంకట కోటేశ్వరరావు కుటుంబానికి చెక్కులను అందజేస్తున్న భువనేశ్వరి.
- మంగళగిరి




ఆరోగ్య శ్రీ కార్డులు.. అబాసుపాలు

పేరు ఒకరిది.. ఫొటో మరొకరిది ● ఆరోగ్య మంత్రి జిల్లా లో అన్నీ తప్పులతడకలే

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 6 : ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ ప్రహసనంగా మారింది. కొత్త కార్డు ల్లో నమోదైన వివరాలన్నీ తప్పుల తడకలగా ఉంటున్నాయి.పేరు ఒకరిది అయితే..ఫోటో మరొకరిది..ఊరు ఇంకొకరిది ఉండటం తో కొత్త కార్డు లు చూసి ప్రజలు పెదవి విరుస్తున్నారు. చాలా కార్డుల్లో అసలు ఏ విధమైన వివరాలు లేకుండా ఆరోగ్య సిబ్బందికి చేరాయి. ఊరు, పేరు లేని ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసి వాటిని ప్రజలకు వెంటనే అందజేయాలని జిల్లా అధికారులు కింద స్థాయి సిబ్బంది పై ఒత్తిడి చేస్తున్నారు.ఆరోగ్య శాఖ మంత్రి సొంత జిల్లా లోనే వేలకొద్దీ ఆరోగ్య శ్రీ కార్డులు తప్పులతడకగా ఉండటంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఆరోగ్యశ్రీ కార్డులు మూడేళ్ళ కిందటే పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఫోటో కోసమని అప్పట్లో కార్డులను కొత్త గా ముద్రించి పంపిణీ చేశారు. ఇప్పుడు అదే కార్డుల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చారు. ఒక్కొక్క కుటుంబానికి ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ప్రయోజనం కలిగేలా కొత్త కార్డులను తీసుకువచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికల ముందు రూ.25 లక్షల వరకు వినియోగ పరిమితి పెంచిన కార్డు లను యుద్ద ప్రాతిపదికన ఇంటింటికి పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు.ఈ కార్డుల పంపిణీపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్ష నిర్వహిస్తున్నారంటే ప్రభుత్వం ఈ అంశాన్ని ఎన్నికల్లో ఏ స్థాయి లో వినియోగించుకోవాలన్న ఆలోచన తో వుందో అర్థం చేసుకోవచ్చు.

అన్నీ తప్పులే..

తప్పులతో ఉన్న ఆరోగ్య శ్రీ కార్డు ల పంపిణీ కార్యక్రమం ఉద్యోగులకు సంకటగా మారింది.గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామానికి చెందిన మంచాల గంగయ్య పేరుతో ఉన్న ఆరోగ్య శ్రీ కార్డులో ,పెదనందిపాడు మండలం రావిపాడు కు చెందిన వ్యక్తి ఫోటో ముద్రించారు. రావిపాడు గ్రామానికి చెందిన యడ్లపల్లి కోటమ్మ పేరు తో వివరాలు ఉన్న కార్డు లో ఆ గ్రామానికి సంబంధం లేని పురుషుడి ఫోటో ను ముద్రించారు. గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామానికి చెందిన బండారు శివకుమార్ పేరుతో వివరాలు ఉన్న కార్డు పై రావిపాడు గ్రామానికి చెందిన వ్యక్తి ఫోటో ను ముద్రించారు. ఇలా జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ అయిన ఆరోగ్య శ్రీ కార్డులు తప్పులతో నిండి ఉన్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. వీటిని వీలైనంత త్వరగా పంపిణీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని చెబుతున్నారు. వివరాలు సరిగా లేని కార్డు లను తీసుకునేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారని సమాచారం.

యువకుడు దారుణ హత్య

రాడ్ తో కొట్టి చంపిన తల్లితో సహజీవనం చేస్తున్న వ్యక్తి

గుంటూరు, ఫిబ్రవరి 6 : గుంటూరు నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాసరావు తోట సమీపంలో గల పీకల వాగు కట్టపై మంగళవారం రాత్రి ఒక యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. షేక్ మహబూబ్ సుభాని అలియాస్ సోను (25) అనే యువకుడిని ఆమె తల్లితో సహజీవనం చేస్తున్న షేక్ బాజీ అనే వ్యక్తి రాడ్డుతో కొట్టి చంపాడు.పీకలవాగు ప్రాంతానికి చెందిన జరీనా బేగం కు షేక్ సుభాని అలియాస్ సోను అనే కుమారుడు ఉన్నాడు. సుభాని చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు. సుభాని ఆటో మెకానిక్ గా పనిచేస్తుంటాడు. ఇలా ఉంటే లింగాయపాలెం ప్లాట్స్ కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ బాజీ కొన్ని సంవత్సరాలుగా జరీనాబేగంతో సహజీవనం చేస్తున్నాడు. బాజీ ఇంటికి రావడం సుభానీ కి ఇష్టం లేదు. ఈ క్రమంలో మద్యం సేవించినప్పుడల్లా బాజీతో గొడవ పడుతుండేవాడు. అయితే మంగళవారం రాత్రి కూడా బాజీ ఇంటికి వచ్చాడు. ఈ విషయంపై సుభాని, బాజీకి మధ్య గొడవ జరిగింది. దీంతో మద్యం మత్తులో ఉన్న బాజీ ఇనుపరాడ్ తో సుభాని తలపై బలంగా కొట్టి హత మార్చాడు. దీంతో సుభాని సంఘటనా స్థలంలోనే కుప్ప కూలి రక్తపు మడుగులో మృతి చెందాడు. సమాచార అందుకున్న నగరంపాలెం సీఐ నరేష్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. తల్లి జరీనాబేగం ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే ఆమె కూడా మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా బాజీ పరారీలో ఉన్నాడని త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని తెలిపారు.

ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు

భద్రాచలం, ఫిబ్రవరి 6: ఇద్దరు అంతర రాష్ట్ర దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ షాహీనా తెలిపారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో జనవరి 16 రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో దుకాణం ముందు పార్క్ చేసి ఉన్న బుల్లెట్ బైక్‌ను కారులో వచ్చిన కొందరు వ్యక్తులు దొంగలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని గమనించిన పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో వారు కారు వదిలి పారిపోయారు. మంగళవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామశివారులో ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఏపీ 39 సీజడ్ 5565 ద్విచక్రవాహనంపై యర్రగుంట వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించారు. వారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పలు దొంగతనాలు చేసినట్టు గుర్తించారు. నిందితులు ఆంధ్రరాష్ట్రంలోని పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామానికి చెందిన మన్నేపల్లి పవన్‌కుమార్, సయ్యద్ షరీఫ్ అని తెలిపారు. మన్నేపల్లి పవన్‌కుమార్ బీటెక్ విద్యార్థి సయ్యద్ షరీఫ్ పెరంచర్లలోని యూనివర్సల్ కాలేజ్ సెక్యూరిటి గార్డుగా పని చేస్తాడని తెలిపారు. వీరితోపాటు సుభాని, వీరయ్య, అష్రఫ్‌లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల అనేక దొంగతనాలు చేశారని తెలపారు. వీరిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు విచాణలో తెలిసినట్లు పెర్కొన్నారు. వదిలి వెళ్లిన కారు కోసం వీరిద్దరు వచ్చి పోలీస్‌లకు పట్టబడ్డారు, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పోలీస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కుటుంబం ఆత్మహత్య ఘటనలో మరో ఇద్దరు మృతి

చికిత్స పొందుతూ తల్లి, మరో కుమారుడు ● నాలుగుకు చేరిన మృతుల సంఖ్య



వసంత (ఫైల్‌ఫొటో)

మాచర్ల, ఫిబ్రవరి 6: భర్త, తన ముగ్గురు కుమారులకు ఎలుకల మందు తాపించి తాను కూడా ఎలుకల మందు తాగి ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి ఇరువురు కుమారులు సోమవారం మృతిచెందగా మంగళవారం మిగిలిన కుమారుడు, భార్య మృతిచెందారు. నారాయణరెడ్డిపురానికి చెందిన రమావత్ రవినాయక్, వసంతలు భార్యభర్తలు. వీరికి పన్నెండేళ్ల రమావత్ భాను ప్రకాష్, యేడేళ్ల కార్తీక్ ప్రకాష్, రెండున్నరేళ్ల కవలలు ఈశ్వర్, ఉమేశ్వర్‌లు సంతానం. రవినాయక్ హైదరాబాద్‌లో ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అప్పులు కారణంగా భార్యాభర్తలు కొద్దిరోజులుగా తరచూ గొడవలు పడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం వసంత భర్తతోపాటు కుమారులు భానుప్రకాష్, ఈశ్వర్, ఉమేశ్వర్‌లకు టీ లో ఎలుకల మందు కలిపి ఇచ్చింది. చికిత్స పొందుతూ సోమవారం ఈశ్వర్, భాను ప్రకాష్ మరణించారు. కాగా గుంటూరులో చికిత్స పొందుతున్న వసంత మంగళవారం మృతి చెందారు. అలాగే రెండున్నరేళ్ల ఉమేశ్వర్ కూడా హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీనిపై విజయపురిసౌత్ ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేశారు.

మాట తప్పారు.. మడమ తిప్పారు

● 1512వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



సీఎం అసెంబ్లీకి వెళ్ళేటప్పుడు బిల్డ్ అమరావతి అంటూ మందడం శిబిరంలో నినాదాలు చేస్తున్న రైతులు, మహిళలు

తుళ్ళూరు ఫిబ్రవరి6: ఇక్కడే మా నాయకుడు జగన్‌రెడ్డి ఇళ్లు కట్టుకున్నాడన్న ఎమ్మెల్యేలు మంత్రులు.. అధికారంలోకి రాగానే అమరావతిని బ్రహ్మాండంగా కడతామని చెప్పిన సీఎం జగన్‌రెడ్డి.. వెరసి మూడు రాజధానులంటూ ఐదు కోట్ల మందిని మోసం చేశారని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు మూడు రాజధానులకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు మంగళవారం నాటికి 1512వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ, అమరావతిని స్వాగతిస్తున్నామని ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత సీఎం జగన్‌రెడ్డి అసెంబ్లీలో ఆనాడు చెప్పాడన్నారు. అధికారంలోకి రాగానే అమరావతిపై విషం చిమ్మారన్నారు. మాటతప్పి మడమ తిప్పాడన్నారు. అబద్ధాలు ఆడుతూ పరిపాలన చేయటం ఆయనకు పరిపాటి అయ్యిందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. సాయంత్రం వేళ దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

విజయమే లక్ష్యంగా పని చేయండి : మనోహర్

వేమూరు, ఫిబ్రవరి 6: పార్టీ అభ్యర్థి విజయమే ప్రధాన లక్ష్యంగా జనసేన పార్టీ శ్రేణులు టీడీపీ శ్రేణులతో సమన్వయంగా ముందుకు నడవాలని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని చావలి గ్రామానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి పాలనకు చరమగీతం పాడేందుకు జనసేన, తెలుగుదేశం పార్టీలు కలసి రానున్న ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాయని అన్నారు. రెండు పార్టీల అధినేతలు నిర్ణయం ప్రకారం నియోజకవర్గం అభ్యర్థులు నిలబడతారని వారిని గెలిపించడమే ధ్యేయంగా వివిధ విభాగాల్లో ఉన్న పార్టీ అభిమానులను కలుపుకొనిపోవాలని పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ పాలనకు బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీ శ్రేణులను సమన్వయ పరుచుకుంటూ గ్రామ గ్రామాన ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తూ వైసీపీ వ్యతిరేక ఓటును చీలకుండా చేయాలని సూచించారు. జనసేన పార్టీ నాయకులు దాసరి శ్రీనివాసరావు, నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్త ఊస రాజేష్, గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు ఉన్నారు.

బాపట్ల డీఆర్‌వోగా సత్తిబాబు

● గుంటూరు డ్వామా పీడీగా ఉమాదేవి

గుంటూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా బాపట్ల నూతన డీఆర్‌వోగా సీహెచ్ సత్తిబాబుని ప్రభుత్వం నియమించింది. ఆయన ప్రస్తుతం కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు కాగా బాపట్ల ప్రస్తుత డీఆర్‌వో పీవీ రమణని బదిలీ చేసి మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి వీసీ అండ్ ఎండీగా నియమించింది. గుంటూరు జిల్లా డ్వామా పీడీగా డిప్యూటీ కలెక్టర్ పి.ఉమాదేవిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదివరకు డ్వామా పీడీగా నియమించిన ఏ కుమార్‌ని ప్రిన్సిపల్ సెక్రెటరీ(పీవోఎల్ఎల్) వద్ద రిపోర్టు చేయాలని ఆదేశించింది. గతంలో బాపట్ల ఐసీడీఎస్ పీడీగా సీహెచ్ సుధారాణిని నియమించిన ప్రభుత్వం ఆ ఉత్తర్వులను రద్దు చేసి ఆమెను ప్రభుత్వ సాధారణ ఆస్పత్రులకు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు.

రూ.4 కోట్లతో పరారైన మహిళ

పెదకాకాని, ఫిబ్రవరి 6: నమ్మకంగా ఉంటూ అందరి వద్ద వడ్డీకి డబ్బులు తీసుకొని రూ.4 కోట్లతో మహిళ పరారైన ఘటన మంగళవారం వెలుగు చూసింది. సుమారు 30 మంది బాధితులు పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. గుంటూరు కాకాని రోడ్డులోని వాసవినగర్‌కు చెందిన పి.రజిని అనే మహిళ నివాసం ఉంటోంది. అందరితో మంచిగా ఉంటూ వడ్డీ వ్యాపారాన్ని ప్రారంభించింది. ఇటీవల బాధితులకు డబ్బులు చెల్లించకపోవడంతో ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో ఆ మహిళ ఇంట్లోంచి పరారైంది. కొద్దిరోజులుగా కనపడకపోవడంతో బాధితులు పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు

ఎయిడెడ్ పోస్టుల అక్రమాలపై విచారణ జరిపించాలి

● ఏపీటీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి

గుంటూరు(విద్య), ఫిబ్రవరి6: జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను అమ్ముకుంటూ నిరుద్యోగ ఉపాధ్యాయుల్ని మోసం చేస్తున్న యాజమాన్యాలపై, అక్రమాల్ని ప్రోత్సహించే విద్యాశాఖ అధికారులపై విచారణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బ్రాడీపేటలోని ఓ హోటల్లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగరాదనే భావంతో న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను యాజమాన్యాలు తమకు అనుకూలంగా మార్చుకున్నారని పేర్కొన్నారు. ఒక్కో ఉపాధ్యాయ పోస్టుకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వసూలు చేసి పోస్టింగ్ ఆర్డర్లు ఇప్పించుకునేందుకు విద్యాశాఖ చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. విద్యాశాఖలో అక్రమాలపై పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ నాయకుడు రామనాథం అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరారు. ఫెడరేషన్ నాయకుడు టి.వీరయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ ముసుగులో తొక్కి, వెనుకబడిన అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో ఫెడరేషన్ నాయకులు ఐ.పున్నారావు, మోహన్ బుజ్జి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం వెనుకబాటు

● టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6: వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో 20 ఏళ్ల వెనుక్కు తీసుకుపోయారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీలకు సంబంధించి 16 సంక్షేమ పథకాలు రద్దుచేశారని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ రద్దుచేయటం వల్ల 17 వేలమంది గిరిజన విద్యార్థులు రోడ్డున పడ్డారని అన్నారు. ల్యాండ్ పర్చేజ్ స్కీమ్, గిరిపుత్రిక పథకం తీసివేశారని విమర్శించారు. టీడీపీ హయాంలో 500 మంది జనాభా కలిగిన గూడేలను ప్రత్యేక పంచాయితీలు చేస్తే జగన్‌రెడ్డి ఆ గ్రామాలకు నిధుల ఆపేశారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలెకల ఐటీడీఏ పీవోలు అవినీతి విచ్చలవిడిగా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చెత్త ముఖ్యమంత్రి భారతదేశంలో ఎక్కడా లేరని అన్నారు రానున్న ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ఓడిపోతేతప్ప రాష్ట్రానికి న్యాయం జరగదన్నారు. సమావేశంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిన్నానాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు సింహాద్రి గంగాధరరావు, సభ్యుడు సుంకర ఉమామహేశ్వరరావు, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మన్నాన్ షరీఫ్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధనబాబు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,22,285 మిర్చి టిక్కీలు రాగా అందులో 1,19,344 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జేడీ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 83,823 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	16500	18500
334	9600	20500	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు. 5	9500	18000	తేజ	8000	21500
273	12500	18900	బ్యాడిగి	10000	20600
341	9000	20500	దేవనూరుడీలక్స్	11000	18500
4884	13000	17500	తెల్లకాయలు	5000	12500

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

పల్నాడుకు చెందిన నిందితులు.. తెలంగాణలో దొంగతనాలు

వైరా/తల్లాడ, ఫిబ్రవరి 6: అంతర్రాష్ట్ర దొంగల ముఠాను ఖమ్మం జిల్లా వైరా సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. లిఫ్టు ఇస్తామని నమ్మించి కారులో బొమ్మాబొరుసు ఆట పేరుతో మోసం చేసి వృద్ధ దంపతులపై దాడిచేసి బంగారు గొలుసుతో పరారైన పల్నాడు జిల్లాకు చెందిన దొంగల ముఠాను అరెస్టు చేశామని వైరా ఏసీపీ రెహ్మాన్ తెలిపారు. సీఐసాగర్‌తో కలిసి మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన బండారు ఏడుకొండలు, నాగేశ్వరరావు, అచ్చన్న అలాగే సత్తెనపలికి చెందిన బిత్రా హన్మంతరావు, లావుడ్యా శ్రీవాసరావునాయక్‌ను అరెస్టు చేసి వారి నుంచి ఏపీ07టీవీ1659 వాహనం, రూ.1.20లక్షల మూడుతులాల బంగారు నాంతాడును, మూడు ఆటబిళ్లలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరుగురు దోపిడీ దొంగల్లో ఒక తండ్రి, ఇద్దరు కుమారులున్నారు. దొంగల ముఠా నాయకుడు బండారు ఏడుకొండలతోపాటు కుమారుడు నాగేశ్వరరావు, తిరుపతిరావు కూడా దోపిడీలో భాగస్వాములుగా ఉన్నారు. తిరుపతిరావు పరారీలో ఉన్నాడు. మంగళవారం చింతకాని మండలంలోని జగన్నాథపురం క్రాస్‌రోడ్డు వద్ద వీరు పట్టుబడ్డారు. తెలంగాణలోని నాగార్జునసాగర్‌లో 2019లో ముఠా దోపిడీకి పాల్పడింది. అలాగే ప్రకాశం జిల్లా ఇంకొల్లులో నాలుగు, ముళ్లపాడులో రెండు, అద్దంకిలో రెండు, యడ్లపాడు, విజయవాడ పడమట, అమర్తలూరులో ఒక్కో దోపిడీ కేసు నమోదైంది. చివరిగా గత ఏడాది సెప్టెంబరులో ఇంకొల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనానికి సంబంధించి అరెస్టైన ఈ ముఠా జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత తెలంగాణలో దొంగతనాలు, దోపిడీలకు ప్రణాళిక సిద్ధం చేసుకుంది. దానిలో భాగంగానే సత్తెనపల్లిలోని శ్రీఉమామహేశ్వర ఆటో కన్సల్‌టెన్సీ ద్వారా పైన పేర్కొన్న ఒక సుమోను కొనుగోలు చేశారు. ఏపీలో దొంగతనాలు, దోపిడీలు, మోసాలు చేస్తూ పోలీసులకు దొరికిపోతున్నామని భావించి తెలంగాణ రాష్ట్రాన్ని దొంగతనాలకు ఎంపిక చేసుకొని 2న వైరా బస్టాండ్‌కు చేరుకుని వృద్ధ దంపతులను లిఫ్టు ఇస్తామని నమ్మించి మూడు బిళ్లలాటతో మోసం చేసి నాంతాడు, నగదు కాజేసి వారిని సుమోలోనుంచి బయటకు నెట్టివేసి పరారయ్యారు. సీఐ సాగర్, తల్లాడ, ఎస్ఐలు బి.కొండల్‌రావు, మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు బృందాలను ఏర్పాటుచేసి కేవలం మూడురోజుల్లోనే సీసీ కెమెరాల ఆధారంగా కేసును చేధించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.43 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

పల్నాడు వార్తలు



రజక సామాజికవర్గ నేతలతో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

పదవుల కేటాయింపులో ప్రాధాన్యం కల్పిస్తా

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 6 : గురజాల నియోజకవర్గ రజక సామాజికవర్గ నేతలతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పార్టీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో రజక సామాజికవర్గ ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రజక సామాజికవర్గానికి తగిన ప్రాధాన్యత, పదవుల కేటాయింపు జరుపుతామని యరపతినేని భరోసా ఇచ్చారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతో పాటు ప్రజలకు దగ్గరగా ఉండాలన్నారు. రానున్న రెండు నెలల కాలం ప్రతి నేత ఊరూరు తిరిగి టీడీపీ గెలుపునకు కృషి చేసిన వారందరినీ తాను గుర్తు పెట్టుకుంటానని యరపతినేని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

జానపాడులో ఆరు రోజులు అదరహో !

ఒకటి...రెండు కాదు ఆరు రోజులు ఆ గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గతంలో జరిగిన కార్యక్రమాల కన్నా అదరహో అన్న రీతిలో జరిగాయి. టీడీపీ, జనసేన పార్టీల పొత్తుతో ఆ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి కార్యక్రమాన్ని సక్సెస్ చేయడంలో సఫలమయ్యారు. అర్ధరాత్రి 12 గంటల వరకు కూడా గ్రామంలో పర్యటిస్తున్న యరపతినేని ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించడంతో పాటు ఆప్యాయతగా పలకరింపుతో కార్యక్రమం సందడిగా కార్యకర్తల్లో ఉత్సాహం ఇనుమడింపజేసింది. ఏ వీధికెళ్లినా మహిళలు ఎదురేగి హారతులతో స్వాగతం పలుకుతూ యరపతినేని వెంట కార్యక్రమం పూర్తయ్యే వరకు మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం రాత్రి జానపాడులో సుమారు ఐదారు ప్రదేశాలలో జనసేన నేతలు యరపతినేనితో సమావేశాలు, ఆత్మీయ పలకరింపు వేదికలు ఏర్పాటు చేయడంలో సక్సెస్ అయ్యారు.

ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 6 : విద్యార్థులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని పిడుగురాళ్ల రవాణాశాఖ అధికారి ఎన్.శివనాగేశ్వరరావు తెలిపారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా కొండమోడు సమీపంలోని కేఎన్‌ఆర్, పీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనాలు నడిపే సమయంలో భద్రతల సూచికలు పాటించడంతో పాటు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సి ఉందని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలకు పాల్పడతారన్నారు. కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్‌రావు, ఉపాధ్యాయులు ఎస్.నరసింహారావు, చిన్నబోయిన శ్రీనివాసరా వు, దేవంగి సురేష్, వంగిపురపు రాజా, నాగమల్లేశ్వరి, ఎం.సోమశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

8న ఆశ వర్కర్ల ఛలో విజయవాడ

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 6 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమానికి సీఐటీయూ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం కరాలపాడు, పిడుగురాళ్ల వైద్యాధికారులకు ఆశ కార్యకర్తలు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కొవిడ్ మహమ్మారి సమయంలోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించి న ఆశ వర్కర్లను ప్రభుత్వం మర్చిపోయిందని సీఐటీయూ నాయకులు తెలగపల్లి శ్రీను, ఆశ వర్కర్లు శైలజ, వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజీబీ, రాజేశ్వరి, పద్మ, రాజ్యలక్ష్మి, హఫీజా, సైదమ్మ, చంద్ర, సంపత్ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికి కృష్ణా జలాలను అందిస్తాం : ఎమ్మెల్యే కాసు



ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి, ఫిబ్రవరి 6: ప్రతి ఇంటికి కుళాయిలను ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దాచేపల్లి మండలంలోని గామాలపాడు గ్రామంలో ఆసరా చెక్కుల పంపిణీ, తాగునీటి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. రెండు రోజుల క్రితం ఇదే గ్రామంలో ఆసరా సభ నిర్వహించాల్సి వుండగా, ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తిని పిలవలేదని, ప్రొటోకాల్ పాటించలేదని జరిగిన గొడవతో ఆదివారం జరగాల్సిన సభ వాయిదా పడింది. కాగా కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన సభకు ఎంఎల్‌సి జంగా తనయుడు గ్రామ సర్పంచ్ జంగా సురేష్ సభ అధ్యక్షులుగా వ్యవహరించారు. జంగా సురేష్ గ్రామంలోని సమస్యలను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే కాసు నూతన ఆసుపత్రి భవనం, తాగునీటి కుళాయిలు, వేసవిలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, కొప్పుల సాంబయ్య, ఎం.ప్రకాష్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, గ్రామ ఎంపీటీసీ ఆదాం షరీఫ్ పాల్గొన్నారు.

వేదావిష్కరణలతో ఆరోగ్య భారత్

● రిటైర్డ్ సీఎస్ ఎల్‌వీ సుబ్రహ్మణ్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎల్‌వీ సుబ్రహ్మణ్యం

రెంటచింతల, ఫిబ్రవరి 6 : వేదావిష్కరణలతో ఆరోగ్య భారత్‌ను నిర్మించవచ్చని, భారతదేశం వేదాలకు పుట్టినిల్లని, చిన్న రోగాలకు వేదాల ద్వారా పరిష్కారమయ్యే అవకాశాలున్నాయని రిటైర్డు సీఎస్ లంకా వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. రెంటచింతలలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో 10 రోజుల నుంచి శ్రీధాత్రేనమః ట్రస్ట్ ధార్మిక పరిష్కారాలు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు ఆవిష్కర్త డాక్టర్ కంభంపాటి చెన్నకేశవ శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపనిషత్తుల ద్వారా కనుగొన్న పదార్థాన్ని యుద్ధ విమానాలపై చల్లితే శత్రుదేశాల విమానాలు ఏమి చేయలేవని ఆ విషయాన్ని మన శాస్త్రవేత్తలు కనుగొన్నారని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ లంకా శ్రీనివాస్, శ్రీ సన్నిధి ట్రస్ట్‌కు చెందిన సతీష్, ఆధ్యాత్మికవేత్త బొడ్డుపల్లి ప్రసాద్ మాస్టారు, ఆలయ చైర్మన్ కేవీ నాగేశ్వరరావు, గుండా రామ్మూర్తి, నాళం సోదరులు, ఏచూరి కొండలు, నరసింహారావు, అనంత నరసింహారావు, శీతిరాజు ఆంజనేయులు, డాక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కలసి కట్టుగా కృషి చేయాలి : కుర్రి

రెంటచింతల, ఫిబ్రవరి 6 : రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి అందరూ కలసికట్టుగా కృషి చేద్దామని, చంద్రబాబు నాల్గవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కుర్రి శివారెడ్డి కోరారు. మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ చెన్నమ్మ మృతదేహాన్ని మంగళవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. అలాగే పాలువాయి గ్రామంలో మృతి చెందిన ఎం.వెంకటరమణ కుటుంబీకులను ఓదార్చి బోయిన గోపి చేతుల మీదుగా రూ.20 వేల నగదును శివారెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి,మాజీ డీసీ చైర్మన్ నల్లబిరుదు నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ప్రభురాజ్‌యాదవ్,మాజీ పీహెచ్‌సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ, రాయపరెడ్డి, శీలంనేని శివ,సాయి, అప్పయ్య, తెలుగు యువత అధికార ప్రతినిధి తాడపనేని కోటేశ్వరరావు, బ్రహ్మంగౌడ్, మరియదాసు, కొంగర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావును దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : దళిత నేత కత్తి పద్మారావును దూషిస్తూ యూట్యూబ్‌లో వీడియోలు విడుదల చేసిన కరుణాకర్, లలిత కుమార్, అమరా ప్రసాదులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు కొరబండి ఆంతోని, దావులూరి కోటేశ్వరరావు, దాసరి జ్ఞానరాజ్‌పాల్, జూపల్లి పాల్ రాజు, జొన్నలగడ్డ విజయకుమార్ కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాముడు, కృష్ణుడు అనే పుస్తకాన్ని శాస్త్రీయంగా వివరించే క్రమంలో సాగిన ప్రసంగాన్ని వక్రీకరించి కత్తి పద్మారావును వ్యక్తిగతంగా దూషించే కార్యక్రమం చేపట్టారన్నారు.

పంచభూతాలను మింగే అక్రమార్జునుడు జగన్

● టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

ముప్పాళ్ళ, ఫిబ్రవరి 6 : ముఖ్యమంత్రి జగన్ అర్జునుడు కాదు... పంచభూతాలను మింగేసే అక్రమార్జునుడు అని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఇరుకుపాలెంలో మంగళవారం కన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానంలో జగన్‌వంటి అసమర్థ ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ప్రజలకు అందకుండా బ్లాక్‌లో ఇసుకను అమ్ముకున్న ముఖ్యమంత్రి దేశచరిత్రలో జగనే అని కన్నా ఆరోపించారు. ఇంటింటికీ తిరిగి మహాశక్తి కరపత్రాలను మహిళలకు అందించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ, జనసేన నాయకులు, మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దరువూరి సుజాత శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, యెలినేడి రామస్వామి, రావిపాటి మధుబాబు, నార్నెపాడు సర్పంచ్ యలమందరావు, తురకపాలెం సర్పంచ్ మల్లవరపు చంద్రశేఖర్, మదిర రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొప్పూడి హనుమంతురావు, నానయ్య, డబ్బుకొట్టు నారాయణ, అత్తోట వెంకట కృష్ణ, గంగారాం ఖాశిం, కందుల మనోజ్, మహబూబ్ సుబాని తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా : కన్నా

సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో మంగళవారం శ్రీ వీరబ్రహేంద్ర స్వర్ణకార సంఘ సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. 40 కుటుంబా లకు చెందిన వారికి కన్నా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో దాచేపల్లి వెంకట్,



ఇరుకుపాలెంలో మినీ మ్యానిఫెస్టోను మహిళలకు అందజేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

పులిపాటి సైదయ్య, మొక్కపాటి హుస్సేన్, సత్యం, అయ్యప్ప, మధు, రమణ, సుభాని, సురేష్, మీరా, రామస్వామి ఉన్నారు.

70 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

పట్టణంలోని 3వ వార్డు మాస్టిన్‌పేటలో 70 కుటుంబాలు మంగళవారం వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. వారికి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, భరోసా ఇచ్చారు. జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమన్నారు. నందిగం చిట్టిబాబు, నరేష్, ఎల్.రవి ఆధ్వర్యంలో వీరు టీడీపీలో చేరారు. ఎస్సీ సెల్ నాయకులు ప్రభుత్వం ఎస్సీలకు చేసిన అన్యాయాన్ని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్ బాషా జానీ బాబు, శంకర్ నాయక్, పురుషోత్తం నాయక్, ఎలినేడి లక్ష్మీ తులసి, బండారు నాగరాజు, అంకాళ్ళ ప్రభుదాసు, రాంబో బుడే, సయ్యద్ మాబూ, జీ శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్ ఇంటర్వెన్షన్స్‌పై సమావేశం

మాచర్ల రూరల్, ఫిబ్రవరి 6: పీఎం జన్‌మన్ కార్యక్రమానికి సంబంధించి 11 ఇంటర్వెన్షన్స్‌పై మంగళవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లా నోడల్ ఆఫీసర్ ధనుంజయ ఆధ్వర్యాన బొల్లాపల్లి, దుర్గి, మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి, రెంటచింతల మండలాలకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ధనుంజయ మాట్లాడుతూ కార్యక్రమం వివరాలను ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయం, శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయానికి అందించాలన్నారు. గురజాల డీఎల్‌డీవో గబ్రునాయక్, వినుకొండ డీఎల్‌డీవో వెంకటరెడ్డి, ఏపీజీ కేజీ నాయక్ పాల్గొన్నారు.

షర్మిలపై వైసీపీ నేతల విమర్శలు దారుణం

మాచర్ల, ఫిబ్రవరి 6 : పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యక్తిగత విమర్శలు దారుణమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలో మంగళవారం ఆందోళన నిర్వహించి మాట్లాడారు. షర్మిల సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక విమర్శలకు దిగడం చేతకానితనమన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యుడు జీవీ సత్యనారాయణ, వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, రాగిడి ప్రతాప్‌బాబు, షేక్ బాబు, షకీర్ అలీ పాల్గొన్నారు.

అతివేగంతోనే రోడ్డు ప్రమాదాలు : డీఎస్పీ

గురజాలటౌన్, ఫిబ్రవరి 6 : అతి వేగంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గురజాల డీఎస్పీ పల్లపు రాజు అన్నారు. పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో మంగళవారం ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యాన 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రతపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు డిబేట్ పోటీలు జరిపి బహుమతులు అందించారు. మాచర్ల ఎంవీఐ శేషురెడ్డి, గురజాల సీఐ బాలకృష్ణ, ఎస్ఐలు అశోక్‌బాబు, అనంతకృష్ణ, శివాని, స్కూల్ డైరెక్టర్ రవిబాబు, యూనియన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి, డ్రైవర్లు పాల్గొన్నారు.

యాదవుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలి

దుర్గి, ఫిబ్రవరి 6: పిడుగురాళ్లలోని జానపాడు రోడ్డులో గల సత్యసాయి కల్యాణ మండపంలో ఈనెల 8వ తేదీన యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నామని, జయప్రదం చేయాలని సోషలిస్ట్ టింకర్స్ ఫరం రాష్ట్ర అధ్యక్షుడు యర్రగడ్డ నాగరాజు పిలుపునిచ్చారు. దుర్గిలోని స్టేట్ బ్యాంకు వద్ద మంగళవారం యాదవ సంఘ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పాల్గొని యాదవ సంఘ భవిష్యత్తు కార్యాచరణపై సూచనలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల వీరాస్వామి, మంచి గురవారావు, ఆల సాయి, సింగు రవి, సుబ్బారావు, నాగరాజు, వినోద్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

మాచర్ల, ఫిబ్రవరి 6 : మాచర్ల సెబ్ అధికారులు మంగళవారం పట్టణంలోని శ్రీనివాస్ మహల్ సమీపంలో దాడులు జరిపారు. దొడ్డి చింతల యలమంద వదద 10 బాటిళ్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

యూటీఎఫ్ పోరుబాట

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 6 : యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం జరిగింది. పిడుగురాళ్ల, పిన్నెల్లి పాఠశాలల్లో ఆయా ఉపాధ్యాయులు పాల్గొని జగన్ పాదయాత్రలో చేసిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన తహసీల్దార్‌గా గీతావాణి

దాచేపల్లి, ఫిబ్రవరి 6: ఎన్నికల ప్రక్రియలో భాగంగా జరిగిన బదిలీలతో దాచేపల్లికి గీతావాణి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. గీతావాణి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేస్తామని, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొనిపోతామన్నారు.

నకరికల్లు తహసీల్దార్‌గా లక్ష్మీనారాయణ

నకరికల్లు, ఫిబ్రవరి 6 : నకరికల్లు తహసీల్దార్‌గా ఎల్.లక్ష్మీనారాయణ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన కే.నగేష్ బదిలీపై వెళ్ళటంతో లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు.

సారంగధరుడి ఆలయం తొలగింపు

దాచేపల్లి, ఫిబ్రవరి 6 : దాచేపల్లి మండల ప్రజల ఆరాధ్య దైవం, మాదినపాడు గ్రామ శివారులోని సారంగధరేశ్వరుడి ఆలయం నూతన నిర్మాణం కొరకై ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని తొలగిస్తున్నట్లు సారంగపల్లి గ్రామ సర్పంచ్ అంకిరెడ్డి మంగళవారం తెలిపారు. దాతల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు వివరించారు.

పాముకాటుకు వలస కూలీ మృతి

వెల్దుర్తి, ఫిబ్రవరి 6: తెలంగాణ రాష్ట్రం చెన్నంపేట మండలం కంబాలపల్లికి చెందిన కందుల మరియమ్మ (45) మిర్చి కోతల కోసం 20 రోజుల క్రితం మరసపెంటకు వచ్చింది. మంగళవారం గ్రామంలోని మిర్చి పొలంలో కోతలు కోస్తుండగా పాటు కాటు వేసింది. ఆమెను పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

ఉపాధ్యాయుడిపై విచారణ

సత్తెనపల్లి ఫిబ్రవరి 6 : పట్టణంలోని సుగాలికాలనీ హైస్కూల్‌లో సోషల్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఏ.శ్రీనివాసరెడ్డి తమపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని స్థానిక పాఠశాల బాలికలు చేసిన ఫిర్యాదుపై డీఈఓ ఆదేశాల మేరకు మంగళవారం నరసరావుపేట డిప్యూటీ డిఈఓ వేణుగోపాలరావు, సీడీపిఓ శ్రీలత విచారణ జరిపారు. విచారణ నివేదికను డీఈవోకు అందిస్తామని డిప్యూటీ డీఈఓ వేణుగోపాలరావు తెలిపారు.

భవన కార్మికులను మోసం చేసిన జగన్‌రెడ్డి

అచ్చంపేట, ఫిబ్రవరి 6 : ఇసుక, భవన కార్మికులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని టీడీపీ మండల నాయకులు అన్నారు. కోనూరులో మంగళవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కోనూరు గ్రామంలోనే కాకుండా కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వనరులు ఉన్నప్పటికీ కార్మికులకు ఉపాధి కల్పించలేని అసమర్థ ప్రభుత్వం అన్నారు. బీసీల సబ్ ప్లాన్ నిధులను జగన్‌మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల గురునాథం, తాళ్ళూరి లక్ష్మీనారాయణ, జువ్వా రామారావు, బత్తుల శ్రీనివాసరావు, వాసిరెడ్డి రవి, గోళ్ళ మూడి చందు, అచ్యుత రామారావు, వెనిగండ్ల కోటయ్య, షేక్ కాసుల, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నడికుదురు నరసింహారావు, నందిగం నాగరాజు, పలకలూరి బొల్లయ్య, కూకట్లపల్లి వీరాంజనేయులు, టి.ఆంజనేయులు పాల్గొన్నారు.

రీసర్వే త్వరితగతిన పూర్తిచేయాలి

అమరావతి, ఫిబ్రవరి 6 : మండల పరిధి గ్రామాలలో జరిగే రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్వే అధికారులు, సిబ్బందిని తహసీల్దార్ ఏవీ రమణారావు ఆదేశించారు. సర్వే సిబ్బందికి మంగళవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 8 గ్రామాలలో సర్వే పనులు ప్రారంభం కాగా అందులో లింగాపురం, మల్లాది, పుట్టిపాడు గ్రామాలలో సర్వే పూర్తి కాగా హద్దురాళ్లు వేయడం జరుగుతుందని తహసీల్దార్‌కు సర్వేయర్ విజయగోపాల్ తెలిపారు. మిగిలిన గ్రామాలలో సర్వే పూర్తిచేయడంతో పాటు హద్దురాళ్లను కూడా వేసి తొలివిడత రీసర్వే పూర్తి చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కాంప్లెక్స్ ప్రారంభం

అమరావతి, జనవరి 6 : అమరావతిలోని నూతన పంచాయతీ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మంగళవారం ప్రారంభించారు. ముందుగా పెదమద్దూరు వాగు వద్ద జరుగుతున్న వంతెన నిర్మాణాన్ని పరిశీలించి అనంతరం ఉంగుటూరు గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లీనిక్ భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయులు మృతి బాధాకరం

సత్తెనపల్లి రూరల్, ఫిబ్రవరి 6 : ఆంజనేయులు మృతి చాలా బాధాకరమని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని లక్కరాజుగార్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు కూచి ఆంజనేయులు ఇటీవల మృతి చెందారు. ఆయన పెద్ద కర్మ మంగళవారం గ్రామంలో జరగా ఆంజనేయులు చిత్రపటానికి కార్యక్రమానికి హాజరైన కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కన్నా వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న స్పీకర్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని టీడీపీ లీగల్ సెల్ నేతలు అన్నారు. ఎన్టీఆర్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నేతలు మాట్లాడుతూ అసెంబ్లీలోనూ, అసెంబ్లీ బయట తమ్మినేని సీతారాం రాజకీయ పార్టీ నేతగా వ్యవహరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నేతలు అనుమోలు జయరాం, పూజల వెంకటకోటయ్య, వెంకటేశ్వరరావు, బత్తుల ఆదినారాయణ, ద్వివెల శ్రీనివాసరావు, సంగీతరావు, జానీ ఖజావలి, గుంటూరు వసంతరావు తదితరులు ఉన్నారు.

శ్రీనిధి చెల్లింపులో సీసీ అక్రమాలపై విచారణ

ముప్పాళ్ళ ఫిబ్రవరి 6: మండలంలోని దమ్మాలపాడులో శ్రీనిధి నుంచి రుణం తీసుకున్న వారి వద్ద నగదును తీసుకుని తమఖాతా వేయకుండా సీసీ మోసం చేశాడని గ్రామానికి చెందిన మహిళలు, విఓఎ జానకి ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శ్రీనిధి జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఆర్.చిన్న బుల్లయ్య మంగళవారం దమ్మాలపాడులో విచారణ చేపట్టారు. పీడీ ఆదేశాలమేరకు విచారణకు వచ్చానని మహిళల వద్ద సీసీ వివరాలు సేకరించానని నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తానన్నారు. ఆయన వెంట ఏపీఎం బాలస్వామి ఉన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ముప్పాళ్ళ, ఫిబ్రవరి 6: మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూత్‌లను సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం.రాంబాబు మంగళవారం పరిశీలించారు. గ్రామాలలో సమస్యాత్మక బూత్‌ల వివరాలను ఎస్ఐ హజరతయ్యను అడిగి తెలుసుకున్నారు. గోళ్ళపాడు, ముప్పాళ్ళ, పలుదేవర్లపాడులోని పోలింగ్ బూత్‌లను సీఐ పరిశీలించారు.

సినీ ఫక్కీలో చోరీ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : పట్టణంలో సోమవారం సాయంత్రం సినీ ఫక్కీలో చోరీ జరిగింది. ముప్పాళ్ళ మండలం రుద్రవరంనకు చెందిన శ్రీనివాసరావు సత్తెనపల్లిలోని ఓ బ్యాంక్ నుంచి రూ.4.90 లక్షల నగదును డ్రా చేసుకొని బైక్‌పై ఇంటికి బయలుదేరారు. పట్టణంలోని చెక్ పోస్టు వద్ద మంచినీరు తాగేందుకు బైక్ ఆపి పక్కకు వెళ్ళాడు. అప్పటికే శ్రీనివాసరావును అనుసరిస్తున్న ఇద్దరు అగంతకులు బైక్ పై ముందు కవర్‌లో ఉన్న నగదును తీసుకొని పరారయ్యారు. దీంతో బాధితుడు శ్రీనివాసరావు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

మాచర్ల, ఫిబ్రవరి 6 : మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యాన మార్చి 9న పట్టణంలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు న్యాయాధికారి శారద తెలిపారు. రాజీపడదగిన సివిల్, భరణం, గృహహింస, బ్యాంకు, క్రిమినల్ కేసులు ఈ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి: ఆర్డీవో



ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జేసీ శ్యాంప్రసాద్, ఆర్డీవో మురళీకృష్ణ

ముప్పాళ్ళ ఫిబ్రవరి 6 : ప్రభుత్వం నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని జేసీ శ్యాంప్రసాద్, సత్తెనపల్లి ఆర్డీవో వి.మురళీకృష్ణ అన్నారు. మండలంలోని మాదల సచివాలయాలలో ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఇంటిపట్టాలు పొందిన మహిళలతో మాట్లాడారు. కార్యకర్మంలో డీటీ లక్ష్మీప్రసాద్, ఆర్ఐలు కపిల్‌దేవ్, పవన్‌కుమార్ ఉన్నారు.

● సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : జగనన్న ఇళ్ళ పట్టాలకు సంబంధించి శాశ్వత భూహక్కు కలిగేలా కొనసాగుతున్న రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పట్టణంలోని 5, 7 సచివాలయాలను సందర్శించి పరిశీలించారు. వీఆర్‌వోలు, వార్డు అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను సర్వర్ వస్తున్నప్పుడు వేగవంతం చేయాలని సూచించారు. పేదలందరికీ ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క సచివాలయంలో కూడా జీరో రిజిస్ట్రేషన్ ఉండకూడదని తెలిపారు. ఆయనతో పాటు ఆర్డీవో మురళీకృష్ణ, మునిసిపల్ కమిషనర్ షమ్మి తదితరులు ఉన్నారు.

భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకువచ్చిన భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడు సోమసాని బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గుంటూరు సీనియర్ న్యాయవాదులు నీలం రామ్మోహనరావు, పాలడుగు వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, ప్రసాదు భూ హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దీక్షల్లో న్యాయవాదులు చిలకా చంద్రశేఖర్, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, బయ్యవరపు నరసింహారావు, బొక్కా సంగీతరావు, కూచిపూడి పూర్ణ పాల్గొనగా న్యాయవాదులు పీవీ నరసింహశాస్త్రి, బీఎల్ చిన్నయ్య, అజయ్ కుమార్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎంవీ సుబ్బారెడ్డి, బీ.ఆదినారాయణ, ఎస్.బాబూరావు, ఎం.అనీల్ కుమార్, బంకా తిరుపతయ్య తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు.

రాజకీయ పార్టీల నేతలతో సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్లు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 6 : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో మురళీకృష్ణ అధ్యక్షతన ఓటర్ల జాబితాపై, వివిధ దరఖాస్తులపై మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన, చేర్చిన, సవరించిన ఓటర్ల వివరాలను ఆర్డీవో వివిధ పార్టీల నేతలకు తెలిపారు. టీడీపీ నేతలు నియోజక వర్గ పరిధిలో జీరో డోర్ నెంబరుపై ఓటర్ల నమోదు, ఒకే డోర్ నెంబరు పై పది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్ల వివరాలు, వేరే నియోజకవర్గానికి చెందిన ఓట్లు సత్తెనపల్లి నియోజక వర్గంలో ఉన్నాయని, వీటి పై కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, పూర్తి వివరాలు అందించాలని ఆర్డీవోను కోరుతూ వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నూర్ బాషా జానీ బాబు, పల్లపాటి పెద్దిరాజు, మక్కపాటి రామచంద్రరావు, నర్రా బాబూరావు, ఆళ్ళ సాంబయ్య ఉన్నారు. ఇంకా వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ షమ్మి, తహసీల్దార్లు ఉషా, లక్ష్మీనారాయణ, లక్ష్మీ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

దగా డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగులను మోసగించిన జగన్ : టీడీపీ

క్రోసూరు, ఫిబ్రవరి 6 : అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటిస్తానని హామి ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి దగా డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగులను దారుణంగా మోసగించాడని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. క్రోసూరులో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఐదు జనవరిలు వచ్చినా ఒక్కసారి కూడా ప్రకటించకపోవటం సిగ్గు చేటన్నారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు వాటి ఊసే ఎత్తటం లేదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, ఏపూరి నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు తోకా వెంకటరావు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి దుడ్డుల యోహాన్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మొగల్ జాన్, నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గాదె సూర్యనారాయణ, మల్లాల రామాంజనేయులు, షేక్ ముస్తఫా, అనుమాల పూర్ణ, షేక్ సలాం, నలజాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై మోయలేని భారాన్ని మోపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

క్రోసూరు, ఫిబ్రవరి 6 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బైరాపట్నం రామకృష్ణ అన్నారు. క్రోసూరులో మంగళవారం జరిగిన సీపీఐ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అధిక ధరల భారాలతో ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలను గద్దె దించటానికి సీపీఐ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సీపీఐ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు, రైతు సంఘం అధ్యక్షులు కంచేటి పెద్దబ్బాయి చౌదరి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

జగన్‌ను సాగనంపేందుకు సమాయత్తమవుదాం

● టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ



అబ్బరాజుపాలెంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు

పెదకూరపాడు, ఫిబ్రవరి 6 : జగన్‌ను సాగనంపేందుకు సమాయత్తమవుదామని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మండలంలోని అబ్బరాజుపాలెంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమాన్ని మంగళ వారం రాత్రి నిర్వహించారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలంటే సీఎంగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా కొమ్మాలపాటిని గెలిపించు కోవాలన్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, మండల టీడీపీ నేతలు మద్దినేని వెంకట సత్యనారాయణ, వడ్లమూడి అప్పారావు, మోదుగుల చంద్రశేఖర్, మక్కెన సాగర్, నెల్లూరి మల్లిఖార్జున్, కొండవీటి ప్రసాదు, యలమంచిలి అరుణ, సరిపూడి కృష్ణ కుమారి, ఘట్టమనేని భాస్కర్, ఎల్లలచెరువు సురేష్, టీడీపీ రాష్ట్ర, జిల్లా నేతలు గంగినేని లీలావతి, షేక్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ, ఫిబ్రవరి 6 : బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో 'మా ఇంటికి మా కొమ్మాలపాటి' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రాజుపాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్సు రాంబాబు, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, లక్ష్మయ్య, వెంకయ్య, గుడిసె కొండయ్య, వెన్నా సీతారామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, హనుమంతరావు నాయక్, మహిళా అధ్యక్షురాలు నాగమణి బాయి, గుంజా శివ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో బైఠాయించిన వైసీపీ, టీడీపీ కౌన్సిలర్లు

వాడివేడిగా కౌన్సిల్ సమావేశం

● అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల విమర్శలు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 6: చిలకలూరిపేట మునిసిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం చైర్మన్ రఫానీ అధ్యక్షతన జరిగింది. అజెండాలోని అంశాలను చదివి వినిపించిన అనంతరం అధికార వైసీపీకి చెందిన కౌన్సిలర్ ఎడ్ల ఇందిర తమ వార్డులో ఒక్క పని కూడా కావటం లేదని వాపోయారు. టీడీపీకి చెందిన గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము మూడేళ్లుగా ఎన్నో సమస్యలు ప్రస్తావిస్తుంటే పట్టించుకోవటం లేదన్నారు. మంత్రి విడదల రజిని ఇక్కడ అనేక అవినీతి పనులుచేసి ఓడిపోతామనే భయంతో గుంటూరుకు పారిపోయారని విమర్శించారు. ఈ మునిసిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా జీతాలు తీసుకుంటూ గుంటూరులో మంత్రి రజిని కార్యాలయంలో, ఆమెకు చెందిన సోషల్ మీడియాలో పనిచేస్తున్నారని విమర్శించారు. వైసీపీకి చెందిన బేరింగ్ మౌలాలి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, కోటానాయక్‌లు లేచి టీడీపీ కౌన్సిలర్లతో వాగ్వాదానికి దిగారు. అనంతరం చైర్మన్ సభను ముగిస్తున్నట్టు ప్రకటించారు. అయినప్పటికీ అధికార పార్టీకి చెందిన వైసీపీ కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, తులం సుధాకర్, షేక్ ఆదాంవలి చైర్మన్ పోడియం వద్దకు వెళ్లి బైఠాయించారు. మునిసిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధి జరగటం లేదని, నిధుల కేటాయింపు జరగటంలేదని ఆక్షేపించారు. వారికి మద్దతుగా టీడీపీ కౌన్సిలర్లు కూడా బైఠాయించారు. అనంతరం వైసీపీ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు విలేకరులతో మాట్లాడుతూ మంత్రి రజినిపై తీవ్ర విమర్శలు చేశారు. పసుమర్రు గ్రామంలో సమస్యల గురించి చెబుదామంటే మంత్రి అందుబాటులోకి రావటం లేదన్నారు. వైసీపీ కౌన్సిలర్ షేక్ ఆదంవలి మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో వీధిదీపాలు కూడా వేయలేని దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.



నూజెండ్ల తహసీల్దార్‌గా అహమ్మద్

నూజెండ్ల, ఫిబ్రవరి 6: నూజెండ్ల తహసీల్దార్‌గా మహమ్మద్ నయూం అహమ్మద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న మధుబాబు ప్రకాశం జిల్లా ముండ్లమూరుకు బదిలీ కాగా ప్రకాశం జిల్లా ముండ్లమూరు నుంచి నూజెండ్ల కార్యాలయానికి తహసీల్దార్‌గా నయూం అహమ్మద్ వచ్చారు. రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశమై త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలన్నారు.



బొల్లాపల్లి తహసీల్దార్‌గా బీవీ రమణారావు

బొల్లాపల్లి, ఫిబ్రవరి 6: బొల్లాపల్లి తహసీల్దార్‌గా బీవీ రమణారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన కౌసిత్‌కుమార్ ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రకాశంజిల్లా కొత్తపట్నంనుంచి రమణారావు ఇక్కడకు వచ్చారు.

టీడీపీ కార్యకర్తపై హత్యాయత్నం దారుణం

టీడీపీ యవనాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6: రొంపిచర్ల మండలం తురిమెళ్ళలో టీడీపీ కార్యకర్త శ్రీనివాసరావుపై హత్యాయత్నం దారుణమని టీడీపీ యువనాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. వైసీపీ నేతల కనుసన్నలలోనే హత్యాయత్నం జరిగిందని, మళ్ళీ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. రొంపిచర్ల మండలంలో టీడీపీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తురుమెళ్ళలో వైసీపీ మూకలు దాడికి తెగబడ్డా పోలీసులు స్పందించకపోవడం విచిత్రంగా ఉందన్నారు. దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేసి, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తలు ఓట్లు వేయకుండా, బూత్‌ల దగ్గరకి రాకుండా చేయడానికి ఈ దాడి జరిగిందన్నారు. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల పికెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వివిధ ప్రాంతాల్లో అక్రమ మద్యం స్వాధీనం

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 6 : సోమ, మంగళవారాల్లో నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో 35 అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార మంగళవారం తెలిపారు. పరగటిచర్ల గ్రామంలో డీ ఆదినారాయణ వద్ద 12 మద్యం సీసాలను, పట్టణ శివారు ఎస్ఆర్‌కేటీ కాలనీకి చెందిన చెవుల నారాయణమ్మ వద్ద 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఆమె తెలిపారు.

ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6: స్థానిక ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో చిలకలూరిపేట రోటరీ క్లబ్, కళాశాల నేషనల్ స్కీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రసాదరావు, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రామారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. ఎంఆర్ శేషగిరిరావు చేసిన సేవలకు రోటరీ క్లబ్ ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకటరావు, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ టీ యశ్వంత్‌రెడ్డి, కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగనగుంట దంపతులకు జాతీయపురస్కారం

నరసరావుపేట కల్చరల్, ఫిబ్రవరి 6: పట్టణంలోని సాయినగర్‌కు చెందిన గంగనగుంట వెంకటేశ్వర్లు, పద్మావతి దంపతులకు తెలంగాణా రాష్ట్రం హన్మకొండకు చెందిన యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ సేవా జాతీయసంస్థ ఈనెల 4న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు వెలుగు కీర్తి లెజండరీ జాతీయ గౌరవ పురస్కారాన్ని అందించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో వారు తెలిపారు. వెంకటేశ్వర్లు గత 36 సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యుడిగా విశేష సేవలందించినందుకు, పద్మావతికి ఆధ్యాత్మిక రంగంలో సేవలందించినందుకు గాను వీరికి ఈ పురస్కారం దక్కినట్టు ఆ తెలిపారు.

పల్స్‌పోలియోపై శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవి

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 6: పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం పల్స్ పోలియో, ప్రివెంటబుల్ రోగాల గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణకు నేతృత్వం వహించిన డీఎంహెచ్‌వో డాక్టర్ రవి మాట్లాడుతూ పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహణపై, ప్రణాళికల తయారీ గురించి వివరించారు. హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి అక్కడ అర్హులైన ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియోటీకాలు వేయాలని కోరారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లు, జనాభా సంచరించే ప్రాంతాల్లో నిఘా ఉంచి ఎవరైనా పిల్లలు ఉన్నట్లయితే వారికి కూడా పోలియోచుక్కలు వేయించాలని కోరారు. తదుపరి ప్రివెంటబుల్ వ్యాధులను నివారించటంలో వ్యాక్సిన్ పాత్ర గురించి వివరించారు. ఆరోగ్య కార్యకర్తలు, వైద్యాధికారుల నిఘా ఏమేరకు పనికివస్తుందో వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన 68మంది కృష్ణవేణి విద్యార్థులు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 6: స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో కాకినాడ ఇంపీరియల్ ఎడ్యుకేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. రాతపరీక్ష, జీడీ, హెచ్‌ఆర్ రౌండ్స్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 250మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 68మంది ఎంపికయ్యారు ఎంపికైన వారికి ఏడాదికి రూ.2.50లక్షల వేతనంగా అందజేస్తామని కంపెనీ హెచ్‌ఆర్ జీ మల్లేశ్, సయ్యద్, బషీర్‌లు తెలిపారు. డిగ్రీపూర్తియిన వెంటనే విధులలో చేరవలసి ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, టీపీవో ఎం బాలకోటేశ్వరరావు, కే సతీష్, అధ్యాపకులు అభినందించారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

పకడ్బందీగా పరీక్షలు

● ఇంటర్, పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

● ఇంటర్‌కు 48.. పది పరీక్షలకు 127 కేంద్రాలు ఏర్పాటు

● కలెక్టర్ శివ శంకర్ లోతేటి

నరసరావుపేట, ఫిబ్రవరి 6: ఇంటర్, పది పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ ఉండేలా చూడాలని, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు 48 సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని మొత్తం 30,180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు 127 సెంటర్లలో నిర్వహించనున్నట్లు, మొత్తం 29,244 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారని తెలిపారు. ప్రశ్నాపత్రాలను ఆన్సర్ షీట్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను పటిష్టంగా ఉంచాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లు ఉండకుండా చూడాలని, అదేవిధంగా 144 సెక్షన్ అమలుపరచాలన్నారు. విద్యార్థులకు సమాచారాన్ని అందించేలా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి అందులో అవసరమైన ఆయాశాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పరీక్షలను ఎటువంటి ఆటంకాలు కలుగకుండా టీంవర్క్‌తో పని చేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 11 నుంచి 20వ తారీకు వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు 84 సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని, అక్కడ కూడా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివ శంకర్

10, 11 తేదీల్లో.. కొండవీడు ఉత్సవం

నరసరావుపేట, ఫిబ్రవరి 6: యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట ఉత్సవం 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కొండవీడు కోటలో ప్రధానంగా ట్రెక్కింగ్, రాక్ లైనింగ్, షూటింగ్, ఆర్చరీ, చెరువులో బోటింగ్, కయా కింగ్, ఫిషింగ్, హార్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. కొండవీడులో జాతరలా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుంచి పర్యాటకులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. హెలీ రైడ్, పారా రైడ్, హార్స్ రైడ్‌లు ఉంటాయి. ఇందులో హెలీరైడ్‌కు రూ.4 వేలు, పారా రైడ్‌కు రూ.2వేలు, హార్స్ రైడుకు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. చిన్నపిల్లల కోసం ప్లే ఏరియాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితోపాటు చిన్నపిల్లల కోసం క్లాసికల్, వెస్ట్రన్ డ్యాన్స్ పోటీలను నిర్వహిస్తామన్నారు. విజేతలకు ప్రథమ రూ.10,116, ద్వితీయ రూ.5,116, తృతీయ బహుమతి రూ.2,500 ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే వారికి అన్ని వసతులను కల్పిస్తున్నట్లు, క్రీడలతోపాటు, ఆహ్లాదకరమైన, సాహస కృత్యాలు, ఆటలు, భోజన వసతి కల్పిస్తామన్నారు. ఆ ప్రాంతమంతా అటవీ ప్రాంతం కావడంతో వారి సహకారంతో సుమారు రూ.4 కోట్లు ఖర్చు చేసి పర్యాటకులకు వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అన్నా బొల్లా.. భాష మార్చుకో

● మాజీ ఎమ్మెల్యే మక్కెన



మాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

వినుకొండటౌన్, ఫిబ్రవరి 6: అన్నా... బొల్లన్న భాష మార్చుకుందాం... ఆరోగ్యంగా ఉందాం... వ్యక్తిగత విమర్శలు తగదని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు వినుకొండ ఎంపీపీ భర్త పగడాల వెంకటరామిరెడ్డి తనను ఉద్దేశించి చీకటీగలపాలెం సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎవరైనా మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా చేసిన సమయంలో రూ.400కోట్లతో అభివృద్ధి చేశామని, ఇప్పటికైనా ఆధారాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. నేను చేసిన అభివృద్ధిపై బ్రహ్మనాయుడు కార్యాలయంలో చర్చకు సిద్ధమా అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గతంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పదేపదే గుండ్లకమ్మ, వరికపూడిశెల ప్రాజెక్టుల గురించి హామీలు ఇచ్చారని, మీ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వరికపూడిశెల ప్రాజెక్టును ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర పెద్దలతో మాట్లాడి మంజూరు చేయించారన్నారు. ఒక డాక్టర్ (లతీఫ్)ని అవమానించావని, ఒక రైతు (గడిపూడి నరేంద్ర)ను చెప్పుతో బెదిరించలేదా అని, దీనికి నేను సాక్ష్యమని అన్నారు. ఇది వాస్తవం కాకపోతే మీ స్వగ్రామంలో నీవు నిర్మించిన దేవస్థానంలో ప్రమాణానికి సిద్ధమా అని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో నక్సల్స్ ప్రభావం అధికంగా ఉంటే ఐజీ సూచన మేరకు స్థానిక ఎస్ఐ, సీఐల క్వార్టర్స్ వద్ద ప్రజాప్రయోజనాలకు అందుబాటులో ఉండేందుకు అధికారికంగా రూ.1,500 అద్దె చెల్లించి ఎన్ఎస్‌పీ క్వార్టర్స్‌ను లీజుకు తీసుకున్నామే తప్ప ఎక్కడా ఆక్రమించలేదన్నారు. ఇదే తరహాలో వినుకొండలో ఇల్లులేని వీరపనేని యలమందరావు కూడా రూ.1,500 అద్దె చెల్లించి క్వార్టర్స్ తీసుకున్నాడని, ఆక్రమించుకున్నాడని అనడం సబబు కాదన్నారు. ఖాళీ చేసే సమయంలో దాన్ని పాఠశాలకు ఉపయోగించుకోవాలని సూచించానని, సరే అని అర్ధరాత్రి దానిని పడగొట్టారని అన్నారు. నా కంటే వయసులో పది సంవత్సరాలు పెద్దవాడివని, సరదాగా గడపాలని, మీరు నవ్వుతూ ప్రజలకు పనిచేయాలని సూచించారు. అన్నగారూ మీరు పెద్దరికంగా హుందాగా వ్యవహరించాలన్నారు. కాటికాపరులు అనే పదం అర్థమేమిటో మీరే చెప్పాలన్నారు. విరాట పర్వంలో ఎన్‌టీఆర్ ఐదు పాత్రలు పోషించారని, బొల్లా బ్రహ్మనాయుడు గతంలో కోస్తే నా ఒంట్లో బ్లడ్ పచ్చగా ఉంటుందని శివయ్యస్థూపం సెంటర్ దగ్గర చెప్పిన మాట వాస్తవం కాదా అని అన్నారు. పీఆర్‌పీ నుంచి కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ నుంచి వైసీపీకి కండువలు మార్చింది మీరు కాదా అని అన్నారు. నాకు రాజశేఖరరెడ్డి ఇచ్చిన అవకాశంతో ఎమ్మెల్యే అయ్యాయని, ఇప్పటికీ ఆయన అంటే గౌరవం అని అన్నారు. మీరు కొండ్రముట్ల చెరువు గురించి మాట్లాడారని, ఇప్పుడు ఆ చెరువును అదే గ్రామానికి చెందిన మోపూరి నర్సారెడ్డి వేసుకుంటున్నాడని, నేను ఎక్కడ వేశానో చెప్పాలన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఎమ్మెల్యేకు సూచించారు.

ఎమ్మెల్యే సొంతూరిలో.. డెంగ్యూ విజృంభణ

● ఆసుపత్రి పాలైన 100మంది బాధితులు

● నెలరోజులుగా జ్వరాలున్నా తొంగిచూడని వైద్యాధికారులు

● ఒకే కుటుంబంలో ఏడుగురికి జ్వరాలు

● సోషల్ మీడియాలో రావడంతో స్పందించిన జిల్లా యంత్రాంగం



నర్సరావుపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బ్రహ్మయ్య

వేల్పూరు(శావల్యాపురం), ఫిబ్రవరి 6: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వగ్రామమైన వేల్పూరులో డెంగ్యూజ్వరాలు విలయతాండవం చేసి 100మంది రోగులు ఆసుపత్రుల పాలయ్యారు. గ్రామంలోని శివాలయం వీధిలో నెలరోజులుగా విషజ్వరాలతో రోగులు విలవిలలాడుతున్నా వైద్యాధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ తొంగిచూసిన దాఖలాలే లేవని బాధితులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన నెల్లూరి బ్రహ్మయ్య ఇంట్లో ఒకేసారి ఏడుగురు డెంగ్యూ బారిన పడ్డారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న సూరాబత్తుని మల్లేశ్వరరావు స్వగ్రామానికి రాగా డెంగ్యూ బారినపడ్డాడు. గ్రామానికి చెందిన నాగులపాటి ప్రేమ్ సుందరరావు, సూరాబత్తుని వీరాంజనేయులు, ఆంజనేయులు, కొండ్రు వీరమల్లయ్య తదితరుల కుటుంబసభ్యులు వినుకొండ, నర్సరావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. గ్రామంలో ఇంత దారుణ పరిస్థితి నెలకొన్నా ఏఎన్ఎంలు కనీసం రోగులను పరామర్శించలేదని, గ్రామాలలో పర్యటించవలసిన సీహెచ్‌వో, హెల్త్‌సూపర్‌వైజర్‌లు పీహెచ్‌సీలోనే కాలం గడుపుతున్నారని బాధితులు ఆరోపించారు. వారం రోజుల క్రితం పంచాయతీ అధికారులను గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కోరగా వారు కేవలం ఫాగింగ్ మాత్రమే చేసి వదిలేశారని, మురికికాలువల్లో కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం, దోమల మందులు పిచికారీ చేయడం కూడా చేయలేదని గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితిని కొందరు సోషల్ మీడియాలో పెట్టడంతో స్పందించిన జిల్లా యంత్రాంగం మలేరియా జిల్లా అధికారి రవీంద్రరత్నాకర్, వినుకొండ సబ్‌యూనిట్ అధికారులు సుబ్బారావు, అంజనేయులు గ్రామంలో పర్యటించి మురికికాలువలు, దోమలు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి దోమల నివారణకు మందులను పిచికారీ చేయించారు. దోమల నివారణకు వారానికోసారి గ్రామంలో ఫాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి అశోక్ చౌదరికి సూచించారు.

మహంకాళి అమ్మవారి ఆలయ గౌరవ అధ్యక్షుడిగా సుధీర్

చిలకలూరిపేట, ఫిబ్రవరి 6: పట్టణానికి చెందిన తేళ్ళ సుధీర్ నరసరావుపేట మండలం ఇస్సపాలెం శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

కేసానుపల్లిలో మెగా రక్తదాన శిబిరం

చిలకలూరిపేట: రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, ఎంఏఎం విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కేసానుపల్లిలో మెగా రక్తదానశిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. సుమారు 50మందికి పైగా విద్యార్థులు రక్తదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకటరావు, ఎంఏఎం విద్యాసంస్థల అధినేత శేషగిరిరావు, శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.

జలకళ లబ్ధిదారుల పరికరాల పరిశీలన



జలకళ మోటారు పరికరాలను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ఈఈ కే మాల కొండయ్య

నూజెండ్ల, ఫిబ్రవరి 6: మండలంలోని రైతులకు వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా మోటార్లు అందుకోనున్న లబ్ధిదారుల జాబితాను, వ్యవసాయ మోటార్ల పరికరాలను క్వాలిటీ కంట్రోల్ ఈఈ కె.మాలకొండయ్య మంగళవారం పరిశీలించారు. మండలంలో 61మంది లబ్ధిదారులు ఉండగా మొదటి విడతగా 32 మందికి మోటార్లు పంపిణీ చేయటం జరుగుతుందని ఏపీడీ పి.బూసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈలు ప్రభాకర్, శ్రీనివాసరావు, ఏపీవో పీ వెంకటేశ్వర్లు, క్లస్టర్ టీఏ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్ ఇచ్చిన వారికే ఓట్లు వేస్తాం

● యూటీఎఫ్ నాయకులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఈపూరు, ఫిబ్రవరి6: సీపీఎస్ రద్దు చేసి పాతపింఛన్ విధానాన్ని అమలు చేసే వారికే ఓట్లు వేస్తామని యూటీఎఫ్ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులోని హైస్కూల్, మండల వనరులకేంద్రం, ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయాల వద్ద మంగళవారం యూటీఎఫ్ నాయకులు ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పీ జిలానీ, మండలాధ్యక్షుడు వీ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వీరాంజినేయులు, సత్యన్నారాయణ, రామారావు, పీజేఎస్ఎన్ కుమార్, శ్రీనివాసరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు

● తహసీల్దార్‌తో మతుకుమల్లి మహిళల ఆవేదన



తహసీల్దార్‌కు ఆధారాలు చూపిస్తున్న మహిళలు

శావల్యాపురం, ఫిబ్రవరి6: స్థానికంగా నివాసముంటూ ప్రభుత్వం నుంచి వితంతు ఫింఛన్‌లు పొందుతున్నామని, మైనారిటీ మహిళలమైన తమపై అధికారపార్టీకి చెందిన కొందరు కక్షగట్టి ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని మండలంలోని మతుకుమల్లి గ్రామానికి చెందిన మహిళలు షేక్ బుజ్జమ్మ, దగ్గుబాటి షైమూన్‌లు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నక్కా లక్ష్మీలావణ్యను సోమవారం కలసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, పింఛన్ స్లిప్‌లను తహసీల్దార్‌కు చూపించారు. తమకు మరోచోట ఓట్లున్నాయని చెబుతున్నారని, మతుకుమల్లిలో తప్ప మాకెక్కడా ఓట్లులేవని, మరోచోట ఓట్లున్నట్లు తేలితే అక్కడ వెంటనే తొలగించండని తహసీల్దార్‌కు తెలిపారు. పల్నాడు జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి, 12వ వార్డు సభ్యుడు చింతా గంగయ్య మాట్లాడుతూ మతుకుమల్లిలో 30మంది ఓట్లు తొలగించేందుకు అధికారపార్టీ నాయకులు ఫారం-7 దరఖాస్తులు పెట్టారని, గ్రామానికి చెందిన పేరం వీరాంజనేయులు ఓటును తొలగించేందుకు 2నెలల క్రితం ఫారం-7 పెడితే ఆధారాలు చూపించి దరఖాస్తును రద్దు చేయించామని, ఇప్పుడు మరలా ఫారం-7 దరఖాస్తు పెట్టారని అన్నారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ బీఎల్వోలతో విచారణ చేయించి బాధితులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

వినుకొండ, ఫిబ్రవరి 6: మండలంలోని చీకటీగలపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయం, విలేజీ హెల్త్‌క్లినిక్‌ను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం ప్రారంభించారు. గ్రామసచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా వినుకొండ ఎంపీపీ పగడాల జయశ్రీ భర్త పగడాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై విమర్శలు చేసే అర్హత మక్కెనకు లేదని విమర్శించారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా



జయహో బీసీ అంటున్న జీవీ ఆంజనేయులు, బీసీ సంఘం నేతలు

టీడీపీ బీసీలకు పుట్టినిల్లు

● జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, ఫిబ్రవరి 6: వైసీపీ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట జయహో బీసీ కార్యక్రమం జరిగింది. టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బొల్లాపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి బీసీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తరలివచ్చారు. తొలుత బొల్లాపల్లి సెంటర్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి బీసీ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో జీవీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు లాంటిదన్నారు. ఎన్‌టీఆర్ బీసీలకు పార్టీలో 24శాతం రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు దానికి పదిశాతాన్ని జోడించి 34శాతానికి పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌రెడ్డి బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారని, దీంతో 16వేల మంది బీసీలు తమ పదవులు కోల్పోయారన్నారు. చంద్రబాబు హయాంలో ఆదరణ పథకంతో బీసీలకు పెద్ద ఎత్తున లబ్ధిచేకూర్తితే బీసీలకు చెందిన 30 పథకాలను నిలిపి వేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 2500 మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టారని, 75మంది బీసీలను హతమార్చారన్నారు. బీసీలను మోసం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిళను నియమించగానే జగర్‌రెడ్డికి ఎంపీలు, ఎమ్మెల్యేలకు సినిమా అర్థమైందని, అందుకే వైసీపీ ఎంపీలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన సంయుక్తంగా 167 స్థానాల్లో విజయం సాధించటం ఖాయమన్నారు. ముందుగా బీసీలు మండలంలోని మూగచింతలపాలెం నుంచి బైక్ ర్యాలీతో స్వాగతం పలుకుతూ భారీఎత్తున తరలివచ్చారు. ఎస్‌వీ చారిటబుల్ అధ్యక్షులు పోకా వెంకటరావు ఆధ్వర్యంలో పలువురు బీసీ నాయకులను ఘనంగా సన్మానించారు. నాగలితో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవిందబాబు తదితరులను మండల బీసీ నాయకులు సన్మానించారు. కాగా వైసీపీ నుంచి టీడీపీలోకి జీవీ ఆంజనేయులు సమక్షంలో పలువురు చేరారు. వీరికి జీవీ ఆంజనేయులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణా సంఘం సభ్యుడు గట్టుపల్లి నాగేశ్వరరావు, ఎంఎల్‌సీ ఉవ్వారపు రామారావు, వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మానుకొండ శివప్రసాదు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, రాష్ట్ర రజక సాధికార సమితి కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ కమిటీ టీడీపీ అధ్యక్షులు గున్నా రాంబాబు, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు ఏ బాలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యం శ్రీను, బోయ సాధికార సమితి జిల్లా కన్వీనర్ ముప్పెన వెంకటేశ్వర్లు, కడియం కోటిసుబ్బారావు, దువ్వారపు మల్లికార్జునరావు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పోట్లూరి సైదారావు, లాయర్ సిద్ధయ్య, బత్తుల గోవిందరాజులు, గోవిందు నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారాయణ, దాసరి కోటేశ్వరరావు, హనుమానాయక్, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, రాచుమల్లి కొండలు, వెలగాల బాదరయ్య, ఆరికట్ల వాసుదేవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ బీసీసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ సంస్థ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నాదెండ్ల, ఫిబ్రవరి 6: ఓ ఫైనాన్స్ సంస్థ వేధింపులకు వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని గణపవరంలో వెలుగులోకి వచ్చింది. గణపవరంలోని శాంతినగర్‌లో వింజమూరి వెంకట్రామయ్య టైలర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన ఓ ఫైనాన్స్‌సంస్థ వద్ద నగదు తీసుకుని ఈఎంఐలు చెల్లిస్తూ వస్తున్నాడు. అయితే ఇటీవల ఆయన అనారోగ్యానికి గురి కావటంతో నెలవారి ఈఎంఐలు చెల్లించలేదు. ఈనెల 1వ తేదీన టైలరింగ్ షాపుకు వద్దకు వచ్చిన ఫైనాన్స్‌సంస్థ సిబ్బంది వెంటనే ఈఎంఐలను చెల్లించాలని ఒత్తిడిచేశారు. మనస్థాపానికిగురైన ఆయన అదేరోజు రాత్రి ఎలుకల మందును కూల్‌డ్రింక్‌లో కలిపి తాగాడు. చిలకలూరిపేట పట్టణంలోని ప్రైవేట్‌ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం తెలుసుకున్న చిలకలూరిపేట పోలీసులు ఆస్పత్రికి చేరుకొని వివరాలను నమోదు చేసుకున్నారు.

యానిమేటర్ల అక్రమాలపై విచారణ

శావల్యాపురం, ఫిబ్రవరి 6: శావల్యాపురంలోని శ్రీరామమహిళాగ్రూపు లావాదేవీలలో యానిమేటర్ అక్రమాలకు పాల్పడ్డట్లు వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణాధికారిగా లీగల్ కంప్లయినర్ గాలం కృష్ణ శావల్యాపురంలో మంగళవారం విచారణచేపట్టారు. గ్రూపు మహిళలతో మాట్లాడి ఆధారాలు సేకరించి నమోదు చేసుకొన్నారు. గ్రూపు సభ్యురాలు రత్నకుమారి మాట్లాడుతూ వీవో రుణంలో తాము చెల్లించిన నగదులో యానిమేటర్ రాణి రూ.35వేలు సొంతానికి వాడుకొని బయటపడడంతో నగదును అకౌంట్‌లో జమచేసిందని తెలిపారు. రికార్డులు తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని విచారణాధికారి కృష్ణ తెలిపారు. ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు మాట్లాడుతూ సీసీలు గ్రామాలలో యానిమేటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షణచేయాలని ఆదేశించారు. సీసీలు ఖాజా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు ఆర్థికసాయం



ఆర్థికసాయం చేస్తున్న లగడపాటి శ్రీనివాసరావు

వినుకొండ, ఫిబ్రవరి 6: పట్టణంలోని 30వ వార్డు సంజీవ్‌గాంధీనగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త షేక్ మస్తాన్‌వలిని టీడీపీ అధికార ప్రతినిధి, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు కార్యకర్తలతో కలిసి మంగళవారం పరామర్శించారు. అనంతరం కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందజేశారు. టీడీపీ క్రియాశీలక కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని తెలిపారు. ఆయనతో పాటు నలబోతుల శ్రీను, కొండ్రముట్ల సుభాని, మరిడి సురేష్, వీరగంధం ప్రశాంత్, అశోక్‌నాయక్, పల్లె డేవిడ్, అనిల్, శ్రీను, కామిశెట్టి మహేష్, తస్నీరు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

కార్మికుని కుటుంబానికి బాహ్మణ సమాఖ్య చేయూత

యడ్లపాడు, ఫిబ్రవరి 6: యడ్లపాడు మండలం తిమ్మాపురం పరిధిలోని కృష్ణగంగా నూలు పరిశ్రమలో దినసరి కార్మికునిగా పనిచేస్తున్న చత్రాతి రమేష్ తన కుమార్తె ప్రసవ ఖర్చులకు ఆర్థికసాయం అందించాల్సిందిగా శ్రీరణ వీరాంజనేయ బ్రాహ్మణ సమాఖ్య సభ్యులకు వాట్సాప్ గ్రూపు ద్వారా అభ్యర్థించాడు. రమేష్ అభ్యర్థనకు స్పందించిన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కొండకావూరి చంద్రశేఖరశర్మ, ప్రధానకార్యదర్శి మైదవోలు శేషగిరిరావు, సభ్యులు మైదవోలు హనుమంతరావు, కాకుమాను శ్రీనివాసరావులు సమాఖ్య సభ్యుల నుంచి సేకరించిన రూ.21,200 రమేష్‌కు మంగళవారం అందచేశారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 6: పట్టణంలో కళ్యాణి సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఈ అన్న క్యాంటీన్ ద్వారా 645మంది నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించారు. ఈ అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ నాయకులు తోబాడు గ్రామం నుంచి పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖాజావలి, షేక్ యాసిన్, షేక్ తాహిర్, షేక్ ఫజల్, పట్టణం నుంచి షేక్ కరీం, తోబాడు మాబూ సుభానీ, షేక్ ఉమర్, షేక్ ఖాజా, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, బొప్పూడి కరిముల్లా, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు పాల్గొని సేవలు అందించారు.



అన్నదానం చేస్తున్న టీడీపీ శ్రేణులు